Abdul Kalam
Proprietor
AUTO ELECTRICAL ASSOCIATION
President
EXIDE
AUTHORISED DEALER
Kalam
& SALES
SERVICE
BATTERY WORKS
Service for any Car, Lorry, Inverter Battery & Inverter
Plot No. 42, 43, 100 Feet Road,
Jawahar Autonagar, VIJAYAWADA - 520 007.
INDIA MOVES ON EXIDE
Contact for Service : 7993382535

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

ఆదివారం, 21 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 44 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



# ఎడతెరిపిలేని వర్షాలు

## పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు

ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల

పలు జిల్లాల్లో ప్రత్యక్ష చర్యల్లో కలెక్టర్లు

వర్షాలతో పునరావాస గ్రామాల్లో ఆందోళన

వరద ఉధృతి వస్తుందన్న భయంతో జీవనం

అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలా కుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యా సంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. మిగతా 2లో..



## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

**లోతట్టు ప్రాంతాల ప్రజలకు రక్షణ చర్యలు**

**ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు**

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**

అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): ఏపీలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోవైపై రాష్ట్రంలో భారీగా వర్షాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా మిగతా 2లో..

## అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి

# పనిచేయాలి

సమన్వయంలో సమస్యల సాధనకు కృషి

అమరావతి, పోలవరం సాధనకోసం గట్టిగాపట్టు

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు



అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈనెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారం తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం బాబు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంటబెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు రావాల్సిన నిధులపై భేటీలో చర్చించారు. దిల్లీలో జగన్ ధర్నా చేయనున్నారన్న అంశం భేటీలో ప్రస్తావనకు వచ్చినట్టు సమాచారం. జగన్, అతని పార్టీ గురించి ఆలోచన చేయాల్సిన అవసరం లేదని పలువురు ఎంపీలు అన్నట్టు తెలుస్తోంది. జగన్ గురించి ఒక్క క్షణం ఆలోచించే సమయాన్ని కూడా రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చించాలని ఓ మంత్రి అన్నట్టు తెలిసింది. దిల్లీలో జగనేం చేస్తారో ముఖ్యం కాదని, మనమేం చేయాలనేదే ముఖ్యమని మిగతా 2లో..

## కులగణనతో సామాజిక విభజన

ఇందులో అనేక సమస్యలు ఉన్నాయి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

న్యూఢిల్లీ,జూలై20(సూర్యవాస్తవం): దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన నిర్వహించాలని కొంతకాలంగా ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కులగణనపై స్పందించిన కేంద్రమంత్రి, లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాసవాన్ ఆసక్తికర వ్యాఖ్యలు మిగతా 2లో..

## యూట్యూబర్ శ్రీరెడ్డిపై కేసు

కర్నూలు,జూలై20(సూర్యవాస్తవం): సినీ నటి, యూట్యూబర్ శ్రీరెడ్డిపై కర్నూలు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితపై ఎన్నికలకు ముందు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పలు వీడియోలను శ్రీరెడ్డి విడుదల చేశారు. శ్రీరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన తెదేపా నాయకులు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు పలు సెక్షన్ల కింద శ్రీరెడ్డిపై కేసు నమోదు చేశారు.

## ఆ ముగ్గురు మాజీ మంత్రుల

# దారెటు!?..


## పాలిటిక్స్‌కు గుడ్ బై చెప్పనున్నారా?..

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఒకే జిల్లా నుంచి జగన్ క్యాబినెట్‌లో మంత్రులుగా పని చేసిన ముగ్గురు నేతలు.. రాజకీయాలకు గుడ్ బై చెప్పేసారా..? రెండు చేతులు పైకెత్తి రాజకీయాలకు దండం పెట్టేశారా..? అంటే వారి నియోజకవర్గాలలో వారి అనుచరుల ద్వారా ఇప్పుడు అవును అనే ఆన్సర్లు వినిపిస్తున్నాయి.జ

జగన్ కేబినెట్‌లో కీలకంగా ఉన్న ఆ ముగ్గురు!!

ఘోర ఓటమితో రాజకీయాలకు దూరంగా ఉండే అవకాశం

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రాజకీయ వేడి



అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి మంత్రులుగా పని చేశారు. చెరుకువాడ రంగనాథరాజు, కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ వీరిలో చెరుకువాడ రంగనాథరాజు తొలి మూడేళ్లపాటు జగన్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మార్పులు చేర్పులలో భాగంగా కారుమూరి నాగేశ్వరరావు, కొట్టు సత్యనారాయణ కు మంత్రి పదవులు దక్కాయి. మొన్న ఎన్నికలలో ఆచంటలో చెరుకువాడా పితాని సత్యనారాయణ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. ఇక తణుకులో కారుమూరి నాగేశ్వరరావు మంత్రిగా ఉండి టీడీపీ నుంచి పోటీ చేసిన ఆరిమిల్లి రాధా చేతిలో ఏకంగా 72,000 ఓట్ల తేడాతో చిత్తుచిత్తుగా ఓడిపోయారు. ఇక తాడేపల్లిగూడెం నుంచి పోటీ చేసిన మరో మంత్రికొట్టు సత్యనారాయణ సైతం జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ చేతిలో ఏకంగా 62,000 ఓట్ల తేడాతో ఘోర ఓటమి పాలయ్యారు. ఇక చెరుకువాడ రంగనాథరాజుకు ఇవే చివరి ఎన్నికలు. ఆయన వయస్సురీత్యా.. వచ్చే ఎన్నికలలో పోటీ చేయరని తెలుస్తోంది. ఇక కొట్టు సత్యనారాయణకు కూడా ఇవే చివరి ఎన్నికలలా కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి తాడేపల్లిగూడెం వైసీపీ నుంచి యువ నేతలు తెరమీదకు వస్తారని అంటున్నారు. ఇక తణుకులో కారుమూరికి మిగతా 2లో..

## వినుకొండ హత్యపై జగన్

# రాజకీయం

**గతంలో జరిగిన హత్యలపై ఎందుకు స్పందించలేదు**

**మండిపడ్డ పలువురు మంత్రులు**



గుంటూరు,జూలై20(సూర్యవాస్తవం): వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో తిరిగే హక్కు లేదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. వినుకొండలో ఇద్దరు వ్యక్తులు మధ్య సంఘటనను రాజకీయంగా వాడుతున్నారని ఆరోపించారు. గుంటూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్య హత్య జరిగినపుడు ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. జగన్ ఢిల్లీలో కాదు గల్లీలో చేసిన అవినీతి బాగోతం అందరికీ తెలుసునని ఆక్షేపించారు. జగన్ హత్య రాజకీయాలను ప్రోత్సహించారని ఆరోపణలు చేశారు. ఏపీని జగన్ ఆధోగతిపాలు చేశారని విమర్శించారు. ఈ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా మిగతా 2లో..

## రాష్ట్రంలో క్షీణించిన

# శాంతి భద్రత

**ప్రజల్లో ఆగ్రహానికి దారితీసేలా అరాచక పాలన**

పార్లమెంటులో అరాచకాలపై గళమెత్తండి

రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయండి

ఎంపిల సమావేశంలో వైఎస్ జగన్ సూచన



అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీని అణగదొక్కడం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యం కాదని, పైగా ఈ అరాచక పాలన ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తుందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై మిగతా 2లో..

# జగన్ శవరాజకీయాలు మానుకో

జనసేన నేత నాగబాబు హితవు



అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జనసేన నేత కొణిదల నాగబాబు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు జగన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ వీడియో విడుదల చేశారు. జగన్ శవ రాజకీయాలు మానుకో అని హితవుపలికారు. రషీద్ హత్యకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవలో అతను హత్య చేయబడ్డాడని తెలిపారు. ఈ హత్యను జనసేన పక్షాన తాము మిగతా 2లో..

## అనకాపల్లి- రాజమండ్రి

# రహదారి విస్తరణ

ఎన్నికల హామీల అమలుకు కృషి: సిఎం రమేశ్



అనకాపల్లి,జూలై20(సూర్యవాస్తవం): అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు జాతీయ రహదారి అరులైన్లు విస్తరించేలా త్వరలో చర్యలు తీసుకుంటామని ఎంపీ సీఎం రమేష్ వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చోడవరం - మాడుగుల నియోజక వర్గాల మధ్య 5000 ఎకరాలతో సెజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే నక్కపల్లిలో సెజ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. అనకాపల్లి పార్లమెంటు పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించి మిగతా 2లో..

### ఆ ముగ్గురు మాజీ మంత్రుల
# దారెటు!?..

మొదటిపేజీ తరువాయి..

ఆరోగ్యం కూడా అంతగా సహకరించడం లేదని తెలుస్తోంది. కారుమూరి తనయుడు సునీల్ కుమార్ యాదవ్ ఈ ఎన్నికల్లోనే ఏలూరు నుంచి పార్లమెంటుకు పోటీ చేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికల నాటికి కారుమూరి కుటుంబం వైసీపీలో యాక్టివ్‌గా ఉంటే.. తణుకు అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకోవాలి. అప్పుడు కారుమూరి నాగేశ్వరరావుకు బదులుగా ఆయన తనయుడు సునీల్ కుమార్ అక్కడ అభ్యర్థి అవుతారని తెలుస్తోంది. ఏది ఏమైనా జగన్ ప్రభుత్వంలో మంత్రులుగా ఒక వెలుగు వెలిగిన ఈ ముగ్గురు నేతల రాజకీయం ఎన్నికలలో ఘోరఓటమితో ముగిసిపోయిందని వైసీపీ నేతలు చర్చించుకుంటున్నారు.

### వినుకొండ హత్యపై జగన్
# రాజకీయం

జగన్ జిమిక్కులు చేస్తున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం జగన్ రాకుండా ఎగ్గొట్టేందుకు వినుకొండ ఘటనను అసరాగా చేసుకుని శవ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే ఏం వస్తుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జరిగిన ఘటనపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని చెప్పారు. వ్యక్తిగత తగాదాలతో జరిగిన హత్యకు రాజకీయ రంగుపులిమే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ మైండ్ ఉండి మాట్లాడుతున్నాడో.. మైండ్ లేకుండా మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని విమర్శించారు. జగన్ ఓ గజినీలా మారిపోయారని మంత్రి కొల్లు రవీంద్ర ఆక్షేపించారు. ఢిల్లీకి మాజీ సీఎం జగన్ ఏ మొఖం పెట్టుకుని వెళ్తున్నారని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ సవ్యంగా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. గుంటూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ తప్పుడు మాటలు.. పిచ్చి కూతలకు ఎవ్వరూ భయపడరని అన్నారు. రౌడీయిజాన్ని అణిచివేసే పార్టీ టీడీపీనేనని స్పష్టం చేశారు. జగన్ పాలనలో హత్యలు.. ఆత్మహత్యలు జరిగాయని విమర్శించారు. జగన్ హయాంలో టీడీపీ కార్యకర్త చంద్రయ్యను దారుణంగా హత్య చేసిన విషయం మరిచిపోయారా..? అని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు.

## భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ఎంత విపత్తు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడా ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గాని జరగకూడదన్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని ఆదేశించారు. బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రి సిబ్బందితో రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో తుఫాన్ రక్షిత భవనాలను సిద్ధం చేసుకుని అవసరమైన బోట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. పాము కాటు,విష జ్వరాలు, డయారియా వంటి వాటితో పాటు అన్ని రకాల మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.పడవలు, వలలు ఇతర పనిముట్లు భద్రపరుచుకోవడంతో పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా మత్స్యశాఖ అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాధిగ్రస్తులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏటి గట్ల పటిష్టతకు ఇసుక బస్తాలు, సర్వే బాదులు సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# ఎడతెరిపిలేని వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 365 అడుగులుగా ఉంది. మరోవైపు తాడిగిరి వంతెన పైనుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి అనకాపల్లి జిల్లాలో వరినాట్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికీ సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట–చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు–కుయుగురు మధ్య వంతెన పై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో..ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకుపైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ఆ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచి పోయింది. గోదావరి, శబరి నదుల ప్రవాహ ఉధృతికి పోలవరం నిర్వాసిత మండలాలైన విఆర్.పురం, చింతూరు, ఎటపాక, కూనవరంలో గ్రామాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. వరద పెరిగితే గతేడాది లాగే మళ్లీ జలదిగ్బంధం తప్పదన్న ఆందోళనలో ఉన్నారు. వరదలకు పోలవరం నిర్మాణంలో లోపాలే కారణమని అంటున్నారు. గతేడాది ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఉప్పొంగిన గోదావరి పోలవరం నిర్వాసిత మండలాలను నిలువునా ముంచేసింది. గతంలో ఎంత వరద వచ్చినా త్వరగానే తగ్గిపోయేదని ప్రస్తుతం తెలియని పరిస్థితి ఉందని ఎటపాక వాసులు వాపోయారు. వరద ప్రభావం ఇంతలా పెరగడానికి ప్రణాళిక లేని పోలవరం నిర్మాణమే కారణమని బాధితులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి అందే సహకారం అంతంత మాత్రంగానే ఉందని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరద ప్రాంతాల్లోని ముంపుకు గురైన లంక గ్రామాలు, పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు తీసుకోవాల్సి ఉంది. వరదల కారణంగా అల్లాడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కులగణనతో సామాజిక విభజన

మొదటిపేజీ తరువాయి..

చేశారు. దేశంలో కులగణన చేపట్టేందుకు మద్దతు తెలిపారు. కానీ, అది సమాజ విభజనకు దారి తీస్తుందన్నారు. అందుకే వాటి సమాచారాన్ని బహిర్గతం చేయకూడదని హెచ్చరించారు. కమ్యూనిటీ ఆధారిత అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయింపు కోసం నిర్దిష్ట డేటా తరచూ అవసరమవుతోంది. న్యాయపరమైన



సమస్యలను పరిష్కరించడంలోనూ ఈ డేటా ఉపయోగపడుతుంది. కులగణన నిర్వహించడం అవసరమే. కానీ, ఇందులో కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కులగణన ద్వారా సమాజంలో విభజన ఏర్పడే అవకాశం లేకపోలేదు. కాబట్టి ఈ గణాంకాలను బయటకు తీసుకురావడం అంత మంచిది కాదు. ఎన్డీయే ప్రభుత్వంలో దీనిపై ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదని విలేకరుల సమావేశంలో చిరాగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని భారత్‌లో చూడవచ్చు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో కనుక చూస్తే కొందరు ఆదివాసీలు వీటికి దూరంగా ఉంటున్నారు. అలాంటి వారందరినీ ఒకే గొడుగు కిందకి తీసుకురాగలమా? కులగణనకు ముందు ఒక ముసాయిదా తీసుకురావాల్సి ఉంటుంది. దాన్ని పరిశీలించి కీలక నిర్ణయాలు తీసుకోవాలి. అది వచ్చేంత వరకు నేనేమీ మాట్లాడలేను అని పేర్కొన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని ప్రతిపక్షాలు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇంతవరకు మోదీ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి చిరాగ్ పాసవాన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

### అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి
# పనిచేయాలి



మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. నేటి సమావేశంలో మంత్రులను కూడా ఎంపీలకు సీఎం జతచేయనున్నారు. పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. జలజీవన్ మిషన్, క్రిషి సించాయీ యోజన కింద మెరుగైన సాయంపై మాట్లాడారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు సంబంధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్‌ఎ÷–లాంట్‌ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం తదితర అంశాలపై చంద్రబాబు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.

### రాష్ట్రంలో క్షీణించిన
# శాంతి భద్రత

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంటులో గళమెత్తాలని పార్టీ ఎంపీలకు సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయాలని ఎంపీలకు జగన్ సూచించారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికల పంపాలని తెలిపారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదన్నారు. రేపు అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామన్నారు. బుధవారం నాడు ఢిల్లీలో నిరసన తెలుపుతామన్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రుల అపాయింట్‌మెంట్లను కోరానని... అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీమీద దాడులు చేయడం అనేది ధర్మమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని.. వైఎస్సార్‌సీపీ



నాయకులు, కార్యకర్తలపై దారుణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ట. వీడియో దృశ్యాలు చూస్తే.. ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయి. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డుమీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషం. అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది. రషీద్ వైన్‌షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ఎల్లోమీడియా సహాయంతో ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోంది. ఏదో బైక్ కాల్చిన ఘటనకు, జరిగిన దారుణహత్యకు ముడిపెట్టే ప్రయత్నంచేస్తున్నారు. కాలిన బైక్.. వైఎస్సార్‌సీపీ వాళ్లది, దీనికి సంబంధించిన కేసు కూడా నమోదయ్యింది. దాన్ని ట్విస్ట్ చేసి నానా తప్పుడు రాతలు రాస్తున్నారు.‘ అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల మీద దారుణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ట అన్నారు. వీడియో దృశ్యాలు చూస్తే ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయో తెలుస్తుందన్నారు. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డుమీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషమన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది అంటూ మాజీ సీఎం విరుచుకు పడ్డారు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఇప్పటి వరకు 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారన్నారు. వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయన్నారు. తన సొంత పార్లమెంటు నియోజకవర్గంలో, తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేశారన్నారు. టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ఎ÷–లాన్‌చేసి దాడులు చేశారని అన్నారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, న్యాయవాది అయిన రెడ్డప్ప ఇంటికి వెళ్తే దాడులు చేశారన్నారు. తప్పులు వారు చేసి తిరిగి వైసీపీ వాళ్లమీద కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుందన్నారు. ఢిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమానికి సంబంధించి ఒక్కో ఎంపీకి, ఒక్కో బాధ్యత అప్పగించాలని జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. గత ఎన్నికల్లో మనం 86శాతం సీట్లను గెలిచామన్నారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు... ఓటు వేయని వారికి కూడా ఇంటింటికి వెళ్లి పథకాలు ఇచ్చామన్నారు. ప్రజలిచ్చిన వాగ్దానాల అమలు కాకపోవడంపై ఎవ్వరూ ప్రశ్నించకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఎక్కడ కార్యకర్తలకు నష్టం జరిగినా వెంటనే స్పందించడం, వారిని కాపాడుకోవడం బాధ్యత అని చెప్పుకొచ్చారు. కార్యకర్తలందరి తరపున గట్టిగా నిలబడాలన్నారు. రాష్ట్రంలో వైయస్సార్‌సీపీకి లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని... వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ‘మన పోరాటం ద్వారా గట్టి ఒత్తిడి తీసుకురావాలి‘ అని ఎంపీలకు జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

### పాఠశాల పనివేళల్లో మార్పులు
## ఉదయం 9నుంచి సాయంత్రం 4.15వరకు టైమింగ్స్

హైదరాబాద్,జూలై 20(సూర్యవాస్తవం): తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

### అనకాపల్లి- రాజమండ్రి
# రహదారి విస్తరణ



మొదటిపేజీ తరువాయి..

చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో మంత్రులను కలుస్తామని చెప్పారు. ఎంపీ ల్యాండ్ నిధులతో అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని 1000 గ్రామాలకు పైగా ఆర్వో ఎ÷–లాంట్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు.

# జగన్ శవరాజకీయాలు మానుకో

మొదటిపేజీ తరువాయి..

ఖండిస్తున్నామన్నారు. జగన్ పాలనలో ఎన్నో దారుణాలు చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ లోపాలను ప్రశ్నిస్తే కొట్టారని... ప్రతిపక్ష నేతల గొంతెత్తితే కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమాయకులైన ప్రాణాలను బలి తీసుకున్నారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలపై పెట్టిన కేసులకు హద్దే లేదన్నారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఐపీఎస్‌లను వైసీపీ నాయకులుగా మార్చి పని చేయించారని వ్యాఖ్యలు చేశారు. మీ దందాలకు అమాయకులైన అధికారులు బలి అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు నోరెత్తాలంటే భయపడి పోయారన్నారు. మీరు ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారని అంటూ ఎద్దేవా చేశారు. వ్యక్తుల మధ్య గొడవతో జరిగిన హత్యను రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారన్నారు. ‘ప్రజలు మీకు బుద్ధి చెప్పినా... ఇంకా మీ బుద్ధి మార్చుకోవడం లేదని అంటూ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## రుణమాఫీపై ఆందోళన వద్దు
### అర్హులైన ప్రతిఒక్కరికీ అందచేస్తాం
### మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

హైదరాబాద్,జూలై20(సూర్యవాస్తవం): ౦ ^ుణమాఫీపై రైతులకు ఎలాంటి అపోహలు వద్దని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు.



రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి రైతు అకౌంట్ నంబర్లు తమ దగ్గర ఉన్నాయని తెలిపారు. రుణమాఫీ కాని వారికి ఎందుకు కాలేదో..ఎప్పుడు అయితుందో క్లారిటీ ఇస్తామన్నారు. రూ. 2లక్షల రుణమాఫీ అందరికీ అవుతుందని తెలిపారు. ప్రతి రైతు కుటుంబాన్ని రుణవిముక్తి చేస్తామన్నారు. రుణమాఫీపై కొందరు అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చారిత్రాత్మకమైన కార్యక్రమంపై బురద జల్లొద్దని చెప్పారు. రుణమాఫీపై రైతులకు ఎవరికి అనుమానాలు ఉన్నా క్లార్గి÷ ఇస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం జూలై 18న రూ.లక్ష వరకు రుణమాఫీ చేసిన సంగతి తెలిసిందే. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన 11 లక్షల 50 వేల మంది రైతులకు 6098 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసింది. లక్షన్నర వరకు జూలై 30 వరకు లక్షన్నర నుంచి రెండు లక్షల రుణాలు ఉన్న రైతులకు ఆగస్టు 15 లోపు రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ చెప్పిన సంగతి తెలిసిందే.

# కమిషన్లకోసమే కాళేశ్వరం రీడిజైన్
### మేడిగడ్డ కేసీఆర్ హయాంలోనే కూలింది
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై20(సూర్యవాస్తవం): కేసీఆర్ అధికారంలో ఉండగానే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రపంచమంతా ఈ వింత చూసిందని అన్నారు. విమర్శలు వచ్చినా దానిని పక్కన పెట్టారని మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ మీటింగ్ కు హాజరైన ఉత్తమ్.. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చర్చించామని చెప్పారు. సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు



ఉంటాయన్నారు. ఎన్డీఎస్ ఏలో కాళేశ్వరంపై చర్చించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్ల లేవనే కారణంతో మేడిగడ్డ దగ్గర కట్టారన్నారు ఉత్తమ్. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే ఇంకోలా ఉండేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను ప్రతిపాదించిందన్న ఉత్తమ్.. కమిషన్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం నిర్మించింది..అందుకోసం హై క్లాస్ లోన్స్ తీసుకొచ్చారని తెలిపారు. కాళేశ్వరం కట్టింది కమిషన్ల కోసమేనని మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కాళేశ్వరంతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఏటా 10 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని చెప్పారు. ఆ ప్రాజెక్టు కింద కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదన్నారు ఉత్తమ్.

# ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను హాజరు పర్చండి
### నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు
## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్,జూలై 20(సూర్యవాస్తవం): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో




హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

# సంపాదకీయం

## బడ్జెట్ సమావేశాలు ఆదర్శంగా సాగాలి !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయన్న ఆసక్తి నెలకొంది. అయితే గతంలో కన్నా ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలకు ఆస్కారం ఉండకపోవచ్చు. ఇకపోతే ఎన్‌డిఎ భాగస్వాములుగా ఉన్న టిడిపి, బీహార్ జనతాదళ్ వంటి పార్టీలు ప్రజల సంక్షేమం దృష్ట్యా తమ ప్రభావం చూపగలగాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోగలగాలి. ఈ క్రమంలో ఈ సారయినా ప్రజా సమస్యలపై చర్చిస్తారా అన్నది చూడాలి. విపక్షాలు కూడా ఏ మేరకు ప్రతిభావంతంగా సమస్యలపై చర్చకు అవకాశం వచ్చేలా చేస్తాయో చూడాలి. ఇందిరాగాంధీ,పివి నరసింహా రావు, వాజ్‌పేయి హయాంలో సమస్యలపై చర్చించే వారు. గత పదేళ్లుగా ఆ ఆనవాయితీని మోడీ దెబ్బ తీసారు. సమగ్ర చర్చ అన్నదానికి అవకాశం లేకుండా పోయింది. బయట పెద్దపెద్ద మాటలు మాట్లాడు తున్న ప్రధాని మోడీ కూడా మణిపూర్ తదితర అంశాలపై చర్చించాలి. మణిపూర్ దారుణాలతో పాటు,అధిక ధరలు, జిఎస్టీ, రూపాయి పతనంపై చర్చించాలి. నిజానికి ప్రభుత్వాలు చేయాల్సిన పనులు సక్రమంగా చేస్తే సమస్యలు రావు. అలాంటి పనులు చేయడం లేదు. ప్రజల గురించి ఆలోచించడం నేర్చు కోవాలి. ధరల పట్టికలను ముందరేసుకుని, దానిపై పడుతున్న జిఎస్టీ భారాలను చంద్రబాబు, నితీశ్ తదిత రులు చర్చించాలి. సమస్యలను చూస్తే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారాలి. ఏం చేస్తే దేశం బాగుపడుతుందో ఆలోచించే నేతలు లేకుండా పోయారు.పాలకుల్లో చిత్తశుద్ది లోపించింది. రాజకీయంగా తమకు అనుకూలంగా ఉండే నిర్ణయాలు తీసుకోవడంలో చూపించే శ్రద్ద ప్రజల బాగు గురించి ఆలోచన చేయడం లేదు. గత పార్లమెంట్ సమావేశాల తీరు ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. కనీసం ఇప్పుడైనా సమస్యలపై చర్చించాలి. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న మోడీ ఇప్పుడు సహచర మిత్రలు సలహాలతో ముందుకు సాగాలి. ఏకపక్ష నిర్ణయాలు పక్కన పెట్టాలి. గతంలో కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా సమస్యలపై సమగ్ర చర్చ జరిగేది. సమస్య తీవ్రత దేశానికి తెలిసి వచ్చేది. కానీ గత దశాబ్ద కాలంలో అలాంటి అవకాశం రాకుండా ప్రభుత్వం నిరంకుశంగా ముందుకు సాగింది. బడ్జెట్ కేటాయింపులు మొదలు, చర్చల్లోనూ నిరంకుశంగానే వ్యవహరించారు. ఈ క్రమంలో నిర్మలా సీతారామన్ రాష్ట్రాల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నారా లేదా అన్నది బడ్జట్ పద్దుల్లో తేలనుంది. విపక్షాలు వివిధ అంశాలపై ఆందోళనకు దిగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్న ఆనవాయితీని ఈ సారైనా పక్కన పెడతారా అన్నది చూడాలి. ప్రభుత్వం అన్ని సమస్యలను చర్చిస్తామని అంటున్నందున చర్చలకు అవకాశం ఇవ్వాలి. ప్రధానంగా ధరల పెరుగుదల,జిఎస్టీ వడ్డింపులు,ద్రవ్యోల్బణం పై చర్చకు అవకాశం ఇవ్వాలి. అయితే పార్లమెంట్ రూల్స్ మేరకు ఏ సమస్య అయినా ఓ ఆర్డర్‌లో చర్చించాల్సి ఉంటుంది. ఏదో ఒక రూల్ కింద మాత్రమే సమస్యను ప్రస్తావించాలి. అయితే విపక్షాలు ఆ పనిచేయకుండా గందరగోళంతో బయటకు రావాలని, ఆ పూటకు తమ డ్యూటీ అయిపోయిం దన్న రీతిలో ప్రవర్తించరాదు. విపక్షాలు కూడా రాజకీయ విన్యాసాలు పక్కన పెట్టి సమస్యలపై చర్చకు సహకరించాలి. ప్రభుత్వం కూడా అత్యవసర సమస్యలను గుర్తించి చర్చకు సహకరించడం అలవాటు చేసుకోవాలి. లేకపోతే ప్రభుత్వమే చర్చకు ముందుకు రావాలి. నిర్ణయం ఏదైనా చర్చించి ఎందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నామో ప్రజలకు చెప్పాలి. ప్రధానంగా జిఎస్టీతో కలుగుతున్న దుష్పరిణా మాలను సమగ్రంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలు చర్చకు సన్నద్ధంగా ఉండాలి. ఆదాయం కోసం ఇబ్బడిముబ్బడిగా వసూళ్లకు తెగించిన మోడీ సర్కార్ సామాన్యుల గురించి, పేదల గురించి, దేశం గురించి ఆలోచించడం లేదు. నిజంగా సమస్యలను చర్చించి అమలు చేయాలన్న సదాశయం కూడా మోడీలో కానరావడం లేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో కేంద్రం ఘోరంగా విఫలం అయ్యిందనడం లో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దీని కారణంగా దేశ ప్రజల జీవితాలు అస్తవ్యస్తం అవుతోంది. మోడీ ప్రభుత్వ అసమర్థత నిర్ణయాల కారణంగా దేశంలో నిత్యవసర వస్తువుల ధరలకు రెక్కలు వచ్చాయి. బ్లాక్ మార్కెట్ పెరగింది. బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. ఆర్థికరంగం దివాళతో సామాన్యులు సతమతమవు తున్నారు. బ్యాంకుల తీరు కారణంగా సామాన్యులకు సక్రమమైన సేవలు అందడం లేదు. ఎగవేతదారులకు పెద్దపీట వేస్తున్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు డబ్బుల పందేరంతో ఖజానాలను దివాళా తీయిస్తున్నారు. దేశంలో ఆహారాధాన్యాల ధరలు పెరుగుతుంటే.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలోనూ మోడీ ప్రభుత్వం చిత్తశుద్దితో వ్యవహరించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిరంకుశంగా వ్యవహరించడం ఏరకమైన పాలన అంటరో తెలియ చేయాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. యుమునా నది ఉప్పొంగి ఢిల్లీ నగరం వరదలో మునిగి పోయింది. ఇలాంటి సమస్యలను గుర్తించి చర్చించ డం ద్వారా ప్రత్యామ్నాయం ఆలోచన చేయాలి.పెట్రోల్, డీజెల్ ధరలను అదేపనిగా పెంచేయడం ద్వారా సాధారణ ప్రజల జీవితాలను దుర్భరం చేసిన ప్రధాని మోడీ ప్రభుత్వం బియ్యం,పెరుగు వంటి పదార్ధాల పైనా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) ను విధించి వారిపై అసాధారణమైన జీవన భారాన్ని మోపింది. ఇవన్నీ చర్చనీయ అంశాలే. తాము అద్భుత పాలన అందిస్తున్నామని ప్రకటించు కుంటున్న మోడీ గణం ఇవన్నీ చర్చకు వచ్చేలా చేయాలి. పార్లమెంట్ సమావేశాల ప్రారంభంతో విపక్షాలు సమస్యలపై గళమెత్తడం మొదలెట్టాయి. మోడీ సర్కార్‌కు నిజాయితీ ఉంటే, ఉభయసభల్లో విపక్షాలకు చర్చించే అవకాశం ఇవ్వాలి. కేంద్రం ప్రతిపక్షాల సమస్యలు విని పరిష్కరించడం అలవాటు చేసుకోవాలి. ఎవరు అధికారంలో ఉన్నా చేయాల్సింది ఇదే.

# డాలర్ దూకుడును అడ్డుకునే చర్యలేవీ

### రూపాయ విలువ పతనం అవుతున్నా పట్టింపు ఏదీ

## దిద్దుబాటు చర్యలపై కానరాని ఆసక్తి

న్యూఢిల్లీ,జూలై20(సూర్యవాస్తవం): ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి తీవ్ర ఒడిదుడుకుల్లోనే ట్రేడ్ అవుతున్నది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దేశీయ కరెన్సీ.. ఒకానొక దశలో మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 83.72 స్థాయిని తాకింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన మద్దతు రూపాయిని ముంచేస్తున్నది. రూపాయి మారకం విలువ డాలర్‌తో చూస్తే 83.72 దాటింది. రానున్న రోజుల్లో మరింత పతనం కావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎగుమతుల కంటే దేశ దిగుమతులు ఎక్కువగా ఉండటం, దేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు క్షీణిస్తుండటమే ఇప్పుడు ప్రధానంగా రూపాయి విలువను వేగంగా దిగజార్చుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అలాగే నిపుణుల సలహాలు తీసుకోవడం లేదు. దేశంలో చర్చ చేయడం లేదు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతుండటం కూడా రూపాయిని ఒత్తిడికి లోనుచేస్తున్నాయని అంటున్నారు. అయితే దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగుస్తుండటం రూపాయికి కొంత జోష్‌ను తెస్తున్నదని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని అభివర్ణిస్తున్నారు. పది సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ సాధించిన ఘనతలు లేదా విజయాలు అంటూ నిత్యం వండి వారుస్తున్న కథనాలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. రూపాయిని పట్టుకుంటే తెలిసిపోతుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న ముడి చమురు ధర పదేండ్ల నాటి స్థాయికి పెరిగిందన్న వార్తలను కొట్టిపారేయలేం. మంచి రోజుల పేరుతో అధికారాన్ని పొంది బాదిన తీరును, చమురు మీద పెంచిన పన్నులను పక్కన పెడితే రూపాయి విలువ పతనాన్ని అరికట్టలేని అసమర్థత కారణంగా ఈ రోజు మనం ప్రతి పీపాకు పదేండ్ల నాటి కంటే అదనంగా చెల్లిస్తున్నాము. అందువలన పదేండ్ల క్రితం, ఇప్పుడు ముడి చమురు ధర ఒకే విధంగా ఉన్నప్పటికీ మనం చెల్లించే మొత్తం భారీగా పెరిగింది. రూపాయి విలువను కాపాడలేదంటూ నరేంద్ర మోడీతో సహా బిజెపి నేతలందరూ మన్మోహన్ సింగ్ సర్కార్‌ను దులిపి వేశారు. మోడీ సర్కార్ నిర్వాకానికి



ఇప్పుడు దేశ ప్రజలందరూ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.ఇప్పటికే ఎనిమిది సంవత్సరాల ద్రవ్యోల్బణ రికార్డును మోడీ సర్కార్ అధిగమించింది. పెట్రోలు, డీజిలుకు కూరగాయల సాగుకు నేరుగా సంబంధం లేకున్నా రవాణా,సాగు, ఇతర ఖర్చు పెరిగి వాటి ధరలు కూడా పెరుగుతాయి. చమురు దిగుమతులను తగ్గించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ గత ఎనిమిదేండ్లలో ఉన్న ఉత్పత్తిని కూడా కొనసాగించలేని స్థితిలోకి చమురు సంస్థలను నెట్టారు. దేశంలో జనం ధరల పెరుగుదలతో అల్లాడిపోతుంటే రష్యా నుంచి చవకగా దిగుమతి చేసుకున్న ముడి చమురును శుద్ధి చేసి ఐరోపా దేశాల కోసం ఎగుమతి చేస్తున్నారంటే దీని వలన లబ్ది పొందేది ఎవరన్నది ఆలోచించాలి. ఐరోపా దేశాల నుంచి వాటికి ప్రతిగా నరేంద్ర మోడీ పలుకుబడితో తక్కువ ధరలకు సరకులను దిగుమతి చేసుకుంటున్నామా అంటే అదీ లేదు. మొత్తంగా కార్యదక్షత లేని నాయకుడి నిర్ణయాల కారణంగా మనం నష్టపోతున్నాం.

# ఊరట కలిగిస్తున్న రుణమాఫీ

### అనర్హులకు ఆపేయడం మంచి పరిణామం

## జిల్లా రైతాంగంలో ఆనందోత్సాహం

నిజామాబాద్,జూలై20(సూర్యవాస్తవం): తాజాగా రైతురుణమాఫీ కొంద ఆదుకున్నదని జిల్లా రైతాంగం అభిప్రాయ పడుతోంది. గతంతో పోలిస్తే ఈ మాఫీ తమకు ఊరట కలిగించేదే అని అన్నారు. గతంలో మాఫీ పేరుతో ప్రకటనలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. అనర్మలకు రుణయాఫీ చేయకపోవడం, రైతు భరోసా ఇవ్వకపోవడం మంచి నిర్ణయమని అన్నారు. గతంలో కార్లలో తిరిగే వారు డబ్బులు పోగేసుకునేందుకు వచ్చే వారని అన్నారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్ని గతేడాది వరదనీటిలో కొట్టుకు పోయాయి. సకాలంలో బ్యాంకు రుణాలు అందకపోయినా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పంటలు సాగుచేశామని జిల్లా రైతులు వాపోతున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరితో పాటు మొక్కజొన్న, పసుపు పంటలు వేస్తున్న రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. నష్టపోయిన పంటలకు, ఆస్థులకు పరిహారం అందించాలన్న డిమాండ్ సర్వత్రా నెలకొంటోంది. ఇదిలావుంటే ప్రకృతి వైపరీత్యాల కారణంగా జరిగిన నష్టాలకు కేందప్రభుత్వమే పరిహారం అందించాల్సి ఉంటుందని అధికార బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని



అమలు చేయకపోగా, అతివృష్టి, అనావృష్టి కారణాల వల్ల పంటలను కోల్పోయే రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవడం లేదు. కంటితుడుపు చర్యలకే పంట నష్టం సర్వేలు జరుగుతున్నాయి. పంట నష్టం గురించి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినప్పుడు తమకు ఎంతో కొంత నష్టపరిహారం వస్తుందని ఆశ పడుతున్నారు. వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షం, వడగండ్లు, కరువుతో పంట నష్ట పోయిన పరిహారం అందక రైతులు అ ప్పుల ఊబిలో కూరకపోతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం బీమా నిబంధనలు సడలించి గతంలో ఫస ల్ బీమా యోజన పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం లో బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులతో పాటు పొందని రైతులకు అవకాశం కల్పించేవారు. పంట రుణాలు పొందిన రైతులకు బీమా తప్పని సరి. రుణాలు పొందిన వారు ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాల్సి ఉంటుంది. ఎకరం చొప్పున ప్రీమియం చెల్లించడం ద్వారా పైరు నాటు వేసినప్పటి నుంచి కొత కోసే వరకు పంట నష్టానికి బీమా కంపెనీలు బాధ్యత వహిస్తుంటాయి.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు భరోసా లేకుండా పోతోంది. పంటల సాగు సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు రైతన్న తీ వ్రంగా నష్టపోతుండగా, ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలకు దెబ్బతిన్న పంటలకు రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమా పథకం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేం దుకు పలు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ అన్న దాతలకు మాత్రం ఎలాంటి ప్రయోజనలు చేకూరడం లేదు. ఈ పథకాలకు ప్రభుత్వాలు మధ్యంతరంగా నిలిపివేయడంతో అమలుకావడం లేదు. పంట నష్టం సర్వేలతోనే అధికారులు సరిపెడుతున్నారు. ఇవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. నష్టం పరిహారం సకాలంలో అందించకపోవడంతో రైతులకు అప్పులే మిగులుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతంలో ఫసల్‌భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బతిన్న పంటలకు ఈ పథకం ద్వారా రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించేవారు. ఈపథకంలో లోపాలున్నాయనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ప్రత్యామాయ్నంగా మరో పథకం ఏవి తీసుకురాలేదు. ప్రకృతివైపరీత్యాలతో మూడేళ్లుగా నష్టపోతున్న రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. రైతులు ఏ కారణంతో చనిపోయిన రైతుబీమా అమలుచేస్తున్న ప్రభుత్వం పంట నష్టపోతే ఆర్థిక భరోసా మాత్రం ఇవ్వడం లేదు.

# కార్పోరేటీకరణతో ఆర్థిక వ్యవస్థకు దెబ్బ

### మోడీ తీరుపై మండిపడ్డ సిపిఎం

విజయవాడ,జూలై20(సూర్యవాస్తవం): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. జిఎస్టీ వడ్డింపులపై ఎందుకు చర్చించరని అన్నారు. పార్లమెంట్ ఉన్నదే చర్చలకు కదా అని అన్నారు. ఒకే పన్ను, ఒకే మతం, ఒకే విద్య అమలు చేసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో దేశంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నిటికీ బీజేపీ ప్రైవేటీకరణ చేసిందన్నారు. అదాని, అంబానీలకు అనుకూలంగా చట్టాలను సవరించిందని విమర్శించారు. రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు కనుమరుగయ్యేలా చట్టాలను సవరిస్తోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువుల విక్రయానికి కార్పొరేటర్లు మాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు ఇప్పించి సహకరిస్తోందని దుయ్యబట్టారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు చట్టాలను అమలు చేస్తోందన్నారు. నూతన జలవిధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తోందని గగ్గోలు పెట్టినా వైసీపీ, టీడీపీలు నేడు మోదీ పంచన చేరి ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వామపక్ష కార్యకర్తలు గుర్తించి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

### అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ

### భారీగా ఏర్పాట్లుచేసిన అధికారులు

### సిసి కెమెరాల ఏర్పాటు.. పటిష్ట బందోబస్తు

హైదరాబాద్,జూలై 20(సూర్యవాస్తవం): ఆదివారం జరగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం



తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ - 99592 26147, జేబీఎస్ - 99592 26143, ఎంజీబీఎస్ - 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# మంట కలుస్తున్న కుటుంబ బంధం

(చింతన )

తిరుమల,జూలై20(సూర్యవాస్తవం): కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు, నేను, నా భార్య అన్న కుటుంబం మాత్రమే స్థిరపడుతోంది. బంధాలు, బంధుత్వాలకు విలువలేని కాలం ఇది. ఆస్తుల పంపకాల విషయంలో బంధుత్వాలకు విలువ దక్కడం లేదు. ఆస్తులే పరమావధి అనుకుంటున్న వారు ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్ని బంధాలు మనిషి పెరిగి పెద్దయ్యాక ఏర్పరుచుకుంటాడు. స్నేహితులు, జీవిత భాగస్వామి ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. అయితే, ఏ బంధం ఎప్పుడు, ఎందుకు ఏర్పడుతుందో ఊహించలేం. ఒకసారి ముడిపడిన బంధాన్ని తుంచు కోకుండా ఉండటం మన ప్రవర్తనలోనే ఉంటుంది. ఆస్తి కోసం సోదర బంధాన్ని వదులుకోవడానికి సిద్ధపడతారు కొందరు. అదే ఆస్తిపాస్తులకు ఎక్కడ ఎసరు పెడుతుందో అని ఆప్యాయంగా పలకరించే సోదరికి కనిపించకుండా ముఖం చాటేసే వాళ్లూ ఉన్నారు. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను భారంగా భావించి పేగుబంధా న్ని మరచి వారిని వృద్దాశ్రమాల్లో పడదోసే ప్రబుద్ధులూ కోకొల్లలు. తన,పర అన్న భేదాలు పక్కన పెట్టి తల్లిదండ్రులతో తలపడడం, అన్నదమ్ములతో ఘర్షణ పడడం, అక్కా చెల్లెళ్లలతో గొడవలు పడడం అన్నది చూస్తున్నాం. కేవలం ఆస్తుల కోసమే ఇలా చేయడం దారుణం. బంధుత్వాలు పుట్టుకతో ఏర్పడతాయి. పుట్టగానే తల్లిదండ్రులనే బంధం కలుగుతుంది. ఆ ఇంట్లో వాళ్లతో రక్త సంబంధం ఏర్పడుతుంది. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, చిన్నమ్మ, పెద్దమ్మ, పెద్దనాన్న, మామయ్య ఇలాంటి బంధుత్వాలు పుట్టుకతో సహజంగా ఏర్పడతాయి. ఏ బంధ మూ శాశ్వతం కాకపోవచ్చు. కానీ, భౌతికంగా జీవించి ఉన్నంత కాలం వాటిని కాపాడుకోవడం మానవ ధర్మం.పసితనంలో అమ్మ తప్ప మరో బంధం తెలియదు. కాస్త పెద్దయ్యాక నాన్న, అన్నదమ్ములు అన్న స్పృహ కలిగి వారితో అనుబంధం పెరుగుతుంది. పెద్దయ్యే కొద్దీ సమాజంలోని రకరకాల వ్యక్తులతో బంధాలు ఏర్పడుతూ ఉంటాయి. అయితే, బంధాలు ఏర్పడటం ఎంత సులభమో, వాటిని నిలుపుకోవడం అంత కష్టం. లౌకిక ప్రపంచంలో అందరూ తోడు కోరుకునేవారే! కానీ, ఒకానొక దశలో ఏ బంధం కోసం అంతగా ఎదురుచూశారో, అదే బంధాన్ని ప్రతిబంధ కంగా భావిస్తుంటారు. అవసరార్థం ఏర్పరుచుకున్న బంధాల్లో ఇలాంటి కప్పదాటు వైఖరులు కనిపి స్తుంటాయి. లౌకిక సమాజంలో ఇలాంటి ఉదంతాలు తరచుగా చూస్తూనే ఉంటాం.

## తెలంగాణ సరిహద్దు లో మళ్లీ ఎదురు కాల్పులు

సూర్యవాస్తవం,
చత్తిస్ ఘడ్ : జులై 20

తెలంగాణ, చతిస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దులో మావో యిస్టు,పోలీసులకు మధ్య ఈరోజు ఉదయం ఎదురు కాల్పులు జరిగాయి. పోలీసుల ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందినట్టుగా తెలిసింది. దీంతో సరిహద్దు ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎదురుకాల్పులకు సంబం ధించిన వివరాలు ములుగు జిల్లా ఎస్పీ శబరిస్ వెల్లడించారు.చత్తిస్ ఘఢ్ తెలంగా ణలోని



సరిహద్దు అటవీ ప్రాంతంలో పోలీసులు శనివారం ఉదయం 07.00 గంటల ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా ఎల్మిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సీమల దొడ్డి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉరవ సారి గుట్ట సమీపంలో దాదాపు 20 మంది నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) తీవ్రవాదులు ఆలివ్ గ్రీన్ యూనిఫారం తుపాకులను ధరించి పోలీసులపై కాల్పులు జరిపడం ప్రారంభించారు. పోలీసులపై విచక్షణా రహి తంగా కాల్పులు జరుపు తూనే ఉండగా కాల్పులు ఆపాలని, ఆయుధాలు వదిలి లొంగిపోవాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, సీపీఐ మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే ఉండగా ఆత్మరక్షణ కోసం మా పోలీస్ పార్టీ కూడా ఎదురు కాల్పులు జరిపారన్నారు. ఈ ఎదురుకాల్పులు 15 నిమిషాలకు పైగా కొనసా గాయి, అవతలి వైపు నుండి కాల్పులు ఆగిపోగా ఆ ప్రాంతాన్ని తనిఖీ చేయ గా,తుపాకీ గాయాలతో చనిపోయిన మావోయిస్టు కనిపించాడని అన్నారు. సంఘటన స్థలం నుండి ఒక 9 ఎం ఎం కార్బైన్ తుపాకీ , తూటాలు మందుగుండు సామగ్రి, డిటోనేటర్, సిపిఐ మావోయిస్టు సాహిత్యం కిట్ బ్యాగులు, ఇతర రోజువారీ వినియోగ వస్తువులు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## నేటి ఢిల్లీకి సిఎం రేవంత్

రెండ్రోజులపాటు ఢిల్లీలోనే మకాం
కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు
మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ
మంత్రివర్గ విస్తరణపై చర్చ జరిపే అవకాశం
కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై చర్చ!

హైదరాబాద్,జూలై20(సూర్యవాస్తవం):
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని



సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

# వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు

- భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం
- క్రమంగా పెరుగుతున్న గోదావరి
- ఎగవనుంచి భారీగా వస్తోన్న వరదనీరు
- లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తం
- శ్రీరాం సాగర్‌లోకి భారీగా వరదనీరు
- మత్తడి వాగులోకి చేరుతున్న వరద
- తాలిపేరు పోటెత్తిన వరద.. భారీగా చేరిన వరదనీరు
- జంటనగరాల్లో ముసురు
- అధికారులను అప్రమత్తం చేసిన మేయర్

హైదరాబాద్,జూలై20(సూర్యవాస్తవం):
పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా– ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.

భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. రాబోయే 18 గంటల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు



అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. ఉత్తర తెలంగాణా లోని 11 జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు.జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ జిల్లాల కలెక్టర్లు ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ 11 జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చునని ఆమె అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్ద వాగుకు వచ్చిన ఆకస్మిక వరదల వల్ల చిక్కుకుపోయిన దాదాపు 40 మందికి ఏవిధమైన అపాయం జరుగకుండా వివిధ శాఖల సమన్వయంతో కాపాడినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను శాంతి కుమారి అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాకలో బానరి రాజు అనే వ్యక్తి వాగులో చేపల వేటకు వెళ్లి గల్లంతైనట్లు తెలుస్తోంది. పడవల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పలుచోట్ల పత్తి, వరి చేళ్లు మునిగిపోయాయి. వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలో చెరువులు, కుంటలు వర్షపు నీటితో నిండిపోతున్నాయి. భారీ వర్షాలతో పెద్దపల్లి జిల్లా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. రామగుండం రీజియన్ లో నాలుగు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో రోజుకు 80 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. మంచిర్యాలలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనులలో ఉత్పత్తి నిలిచిపోయింది. శ్రీరాంపూర్, ఇందారం, ఆర్కేపీ, మందమర్రి, ఖైరీగూడ గనుల్లోకి వర్షపు నీరు చేరడంతో 60వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి కి విఘాతం ఏర్పడింది. సంస్థకు 10 కోట్ల మేర నష్టం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. పలు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టుల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుపోతోంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 31.5 గా ఉంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. మరోవైపు తాళిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాలైన తాళి పేరు ప్రాజెక్టు, పెరూరు వైపు నుంచి వరద నీరు రావడంతో నది నీటిమట్టం ఇంకా పెరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు జాలారులు నదివైపు వెళ్లొద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తుంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టు 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1066.30 అడుగులుగా ఉంది. ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 80.5టీఎంసీలు అయితే వరద ప్రవహానికి ప్రస్తుతం 17.662 టీఎంసీలుగా ఉంది. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుతుంది. విద్యార్థులు పాఠశాలలకు , ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో ప్రధానమైన ముత్తడి వాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు నీటిమట్టం 275.85 మీటర్ల కు చేరింది.

మరో రెండు మీటర్లు నీరు చేరితే ప్రాజెక్టు నిండుతుందని ఏఈ హరీష్ తెలిపారు. చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులోకి శనివారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు ఈ జలాశయంలోకి వరద పోటెత్తింది. మరోవైపు.. ప్రాజెక్టు ఎగువ చింత వాగు, రొటీంత వాగులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో తాలిపేరులోకి వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి దాదాపు 69 వేల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. మరోపక్క పగిడివాగు ఉధృతంగా ప్రవహిస్తూ గోదావరికి పరుగులు పెడుతోంది. భారీ వర్షంతో మన్యంలో వాగులు వంకలు పొంగుతుండటంతో కీకారణ్య గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. గత మూడు రోజులుగా రామచంద్రపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. తాలిపేరు ప్రాజెక్టులో వరద పరిస్థితిని డీఈ తిరుపతి, ఏఈ ఉపేందర్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో సీఐ రాజు వర్మ తాలిపేరు ప్రాజెక్టును సందర్శించి లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌కు అతి భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో డీఆర్ఎఫ్‌టీంలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారు.

# రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం

- సివిల్స్ అందుకునే వారికోసం చేయూత
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూలై 20(సూర్యవాస్తవం):
తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30



వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్–2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది.నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు.

నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్–2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చిలోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

## కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకుపోయాయి

కాళేశ్వరం సగర్వంగా సలాంచేస్తోంది: కేటీఆర్ ట్వీట్
కరెంట్ కోతల ఆందోళనలుచూసి ఎన్నాళ్లయ్యింది
ఫోటోను షేర్ చేస్తూ.. కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,జూలై20(సూర్యవాస్తవం):
ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావర నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని.. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయన్నారు. కేసీఆర్ సమున్నత సంకల్పం.. జై కొడుతోంది.. జల హారతి పడుతోందని పేర్కొన్నారు.

లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృధా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం.. మొక్కవోని దీక్షతో నిలబడిందన్నారు. కొండంత బలాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా.. దశాబ్దాలుగా దగాపడ్డ.. ఈ తెలంగాణ నేలకు ఇప్పటికీ.. ఎప్పటికీ.. మేడిగడ్డే మన రైతుల కష్టాలు తీర్చే 'మేటి'గడ్డ అన్నారు. కాళేశ్వరమే కరువును పారదోలే 'కల్పతరువు' అని తెలిపారు.

బురద రాజకీయాలను భూస్థాపితం చేసిన ఈ మానవ నిర్మిత అద్భుతానికి. కేసీఆర్ సర్కు తెలంగాణ సమాజం పక్షాన మరోసారి సెల్యూట్ అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ఈ సందర్భంగా గోదావరిలో వరదకు సంబంధించిన వీడియోను సైతం జతం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని, ప్రతి రోజు, ప్రతి గంట.. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో కరెంట్ కోతలు ఉంటున్నాయని



బిఆర్ఎస్ విమర్శిస్తోంది. కరెంట్ కోతలు నిరంతరం విధిస్తుండడంతో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రైతులు సబ్ స్టేషన్లను ముట్టడిస్తూ తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణలో కరెంట్ కోసం అన్నదాతల నిరసనలు చూసి యుగాలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది మార్పు మహత్యం అని ఆయన విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం చేగుంట గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి కరెంట్ కోతలు ఉన్నాయి. కరెంట్ కోతల కారణంగా వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నామని నిరసన వ్యక్తం చేస్తూ నిన్న సబ్‌స్టేషన్‌కు తాళం వేశారు రైతులు. కరెంట్ సరిగా లేకపోవడం కారణంగా గ్రామంలో కూడా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు మండిపడ్డారు. రైతుల ధర్నాకు సంబంధించిన దృశ్యాలను కేటీఆర్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు.

## అనంత ఎస్పీ మురళీ కృష్ణ ని కలిసిన జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం ): అనంతపురం ఎస్పీగా కొత్తగా వచ్చిన కేవీ మురళీకృష్ణను ఉమ్మడి జిల్లా జెడ్పీ




చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిస్థితులపై ఇద్దరూ కాసేపు చర్చించుకున్నారు.

## పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేయించుకోండి

### మండల పశువైద్యాధికారి మల్లికార్జున

నల్లచెరువు జూలై 20 సూర్య వాస్తవం మండల వ్యాప్తంగా పశువులను పోషించే ప్రతి రైతు పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి మల్లికార్జున తెలిపారు. ఈనెల 20 నుండి వచ్చేనెల 18 వరకు



నిర్వహించే ముద్ద చర్మ వ్యాదీ నివారణ టీకాల కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మండల పరిధిలోని తవలంమర్రి,పంతలచెరువు తదితర గ్రామాలలో ముద్ద చర్మ వ్యాధి టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య ఉద్యోగులను మూడు టీములుగా విభజించి సుమారు 380 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. మండలంలోనీ పశువులను పోషించే ప్రతి ఒక్క రైతు పశువులకు ఈ టీకా తప్పనిసరిగా వేయించాలని పేర్కొన్నారు. కార్యక్రమం ఏ హెచ్ ఏలు సాయినాధ్ రెడ్డి,రాహుల్ నాయక్,గంగులప్ప,రామణమ్మ, సాయిభవ్య, సరోజ తదితర పశు వైద్య అధికారులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి జాగీర్ కాదు: కేతిరెడ్డి పెద్దారెడ్డి

అనంతపురం (సూర్య వాస్తవం): అనంతపురం జిల్లా తాడిపత్రిలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బెయిల్ షూరిటీలు సమర్పించేందుకు వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం ఉదయం తాడిపత్రిలో అడుగుపెట్టారు.కేతిరెడ్డిని జిల్లా నుంచి బహిష్కరించాలంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యల నడుమ ఆయన తాడిపత్రిలోకి అడుగుపెట్టడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు



నెలకొన్నాయి. ఈ క్రమంలో తాడిపత్రికి వచ్చిన కేతిరెడ్డి నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. బెయిల్ మంజూరై ఐదు రోజులు గడిచినా షూరిటీలు ఎందుకు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని ఆయన మండిపడ్డారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, మరో 10 మందిపై ఆంక్షలు ఉన్నప్పటికీ తాడిపత్రిలో విచ్చలవిడిగా సంచరిస్తున్నారని, అయినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తన ఊపిరి ఉన్నంతవరకూ తాడిపత్రిలోనే ఉంటానని తాడిపత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి జాగీర్ కాదని తెలిపారు. తాడిపత్రి ప్రజలకు అండగా ఉంటానని అన్నారు.

## నూతన ఎస్పీ మురళీ కృష్ణ ని కలిసిన ఐ. ఏం.ఏం మహబూబ్ బాషా

**- అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే మా దృష్టికి తీసుకురండి**

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం ): అనంతపురం ఎస్పీగా కొత్తగా వచ్చిన కేవీ మురళీకృష్ణను తెలుగుదేశం పార్టీ



మైనార్టీ నాయకుడు ఐ .ఎం .ఎం మహబూబ్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారు పలు విషయాలపై కాసేపు చర్చించారు.అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహిస్తే మా దృష్టికి తీసుకురావాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు గోగుల మూర్తి , జిల్లా అధ్యక్షుడు చిన్న తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల భూములు కబ్జా..

## చోద్యంచూస్తున్న అధికారులు

గుంతకల్లు, సూర్య వాస్తవం: గతంలో చాలామంది భక్తాదులు. కోరికలు నెరవేర్చినందుకుగాను.దేవాలయాలకు భూములు రాసిస్తే దీన్నే కొంతమంది ఆసరాగా తీసుకుని గుంతకల్లు లో ఉన్నటువంటి కోదండరా స్వాముల.భూములు ఉరవకొండ లో ఉన్నటువంటి కగ్రీ బసప్ప స్వామి మఠం భూములను కొంతమంది నాయకులు యదేచ్ఛంగా కబ్జాలు చేస్తున్న పట్టించుకోలే వారే లేరని. ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే పామిడి పట్టణంలో. ఎద్దులపల్లి రోడ్డు సమీపంలో ఉన్నటువంటి కోదండరామస్వామి. స్థలాన్ని ఆక్రమించుకుని కాంప్లెక్స్ లు కడుతున్న. వారిని మాత్రం ఏ అధికారి.కూడా.అడిగే నాధుడే లేడని.ప్రజలు గుసగుసలాడుతున్నారు.ఎందుకంటే వారు అధికార పార్టీలో ఉండి గుమ్మను రు జయరామ్. తాలూకా అని ఏదేచంగా. చెబుతున్నారు ఇలాంటి వారిని ప్రోత్సహిస్తే ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తేవడమే గాక కార్యకర్తల్లో అసంతృప్తి పెరిగి పార్టీకి చెడ్డపేరు తెస్తారంటున్నారు.ఏది ఏమైనా దీనికి తోడు కోట్ల.విలువ చేసే భూమిని ఒక డాక్టర్ ఈ స్థలం నాదేనని గతంలో షెడ్లు వేసి బాడిగ కూడా ఇప్పించుకున్నారు.అప్పుడు అధికారులు చొరవతో పను లు నిలిపేశారు.మరలా ఇప్పుడు గత రెండు



రోజుల నుంచి పనులు చేస్తూన్న.వారిని అడిగే నాదుడు లేడు..అదే మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారు ఏదైనా స్థలం ఆక్రమిస్తే పై అధికారులు ఒకటికి పది సార్లు భయభ్రాంతులకు గురిచేస్తారు ధనికులు. ప్రజా ప్రతినిధులు అధికార పార్టీలో ఉంటే వారిని.అడిగే నాధుడే లేడా అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నీ అడ్డం పెట్టుకొని అవినీతి చేసే వారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు

## అభిజ్ఞా ఫౌండేషన్ ద్వారా పేపర్ ప్లేట్స్ మిషన్ వితరణ

### కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి జులై 20 సూర్య వాస్తవం కదిరి పట్టణంలోని శ్రీ ఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి వాల్మీకి పాఠశాల యాజమాన్యాల అధినేత పవన్ కుమార్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో



అభిజ్ఞా ఫౌండేషన్ వారి తరపున దాదాపు మూడు లక్షల విలువ గల పేపర్ ప్లేట్ తయారీ యంత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కొబ్బరికాయ కొట్టి పేపర్ ప్లేట్ తయారీ యంత్రాన్ని ఘనంగా ప్రారంభించారు.మొదట కదిరి తాలూకాలోని దివ్యాంగులు అందరూ కందికుంట వెంకటప్రసాద్ కు ఘనంగా స్వాగతాలు పలికారు. అనంతరం కందికుంట మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ పేపర్ ప్లేట్లు యంత్రాన్ని దివ్యాంగులకు వారి స్వయం ఉపాధి కొరకు విరాళంగా ప్రకటించిన అవిజ్ఞా ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో వివాంగులకు మరిన్ని ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తామంటూ వారి అభివృద్ధి కొరకు ఎవరి ఆసరా లేకుండా ప్రభుత్వ నిధులతో ఖాద్రి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి మరిన్ని పరికరాలను సమర్పిస్తామని తెలియజేశారు, ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకుందని త్వరలో దివ్యాంగుల భవనానికి మరింత చేయూతని అందిస్తూ నూతన భవన నిర్మాణానికి ఆదేశాలను జారీ చేసారు.అంతేకాకుండా దివ్యాంగులకు స్వయం ఉపాధి ఏర్పాటుకై ఒక వాటర్ ప్లాంట్ మంచినీటి సరఫరాను ఏర్పాటు చేసి చిన్న వ్యాపార అవకాశాలు కల్పిస్తామన్నారు.వారి అవసర నిమిత్తమై మరిన్ని సదుపాయాలను త్వరలో రూపకల్పన చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కదిరి దివ్యాంగుల సంక్షేమ సంఘం తాలూక అధ్యక్షులు కడియంపాటి సూర్యనారాయణ చారి, వెంకటరమణ, రామాంజనేయులు ,గోపాల్ నాయక్ ,ఆంజనేయులు ,గంగాధర్ ,హరి ప్రసాద్ కుటాగుల్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


# బాబోయ్ దోమలు..

- చినుకు పడితే చిత్తడే .. దోమలకు ,పందులకు అడ్డా
- పక్కనే పంచాయితీ, సచివాలయ కార్యాలయాలు
- అధికారులు ఇటువైపు చూడరు
- అంటువ్యాధులకు అడ్డాగా మారిన ఎస్సీ కాలనీ

పత్తికొండ రూరల్ ( సూర్య వాస్తవం): పత్తికొండలో పంచాయతీ కార్యాలయం ఒక వైపు మరో వైపు సచివాలయ కార్యాలయం మధ్యన అపరిశుధ్యం......వర్షాకాలం వచ్చిందంటే పత్తికొండ



ఎస్సీ కాలనివాసుల కష్టాలు వర్ణనాతీతం. వర్షం వచ్చినప్పుడల్లా ఎక్కడా దొమల నుంచి విష జ్వరాలు వస్తాయోననే ఆందోళనలో ప్రజలున్నారు. ఏటా ఈ తిప్పలు పడాల్సిందేనా? మా బతుకులు మారవా? అంటూ అధికారులు, ప్రజాప్రతినిధులకు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. స్థానిక సవరమ్మ కాలనీ పంచాయతీ కార్యాలయం పక్కనే చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతుంది...రోడ్లన్నీ రొచ్చురొచ్చుగా తయారవుతాయి.అక్కడి వీధులన్నీ కంపుకొడుతున్నాయి. స్థానిక ప్రజలు అడుగుతీసి అడుగు వేయాలంటే ఎక్కడ జారిపడతామోనని భయపడిపోతున్నారు. పారిశుధ్యం అధ్వానంగా మారడంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయని అక్కడి స్థానికులు వాపోతున్నారు. పాలకులు పట్టించుకోకపోవడంతో చిన్నపాటి వర్షాలకే చిత్తడిగా మారి అక్కడ చెత్త



పేరకపోయి దోమలకు నిలయంగా మారుతున్నాయి. ప్రతి ఒక్కరు అక్కడే చెత్త వేయడంతో వాటిలో దోమలు తిష్ట వేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అసలే వర్షాకాలం కావడంతో అపరిశుభ్రత ఆపై చీకటి పడితే చాలు ఎక్కడికి వెళ్ళినా దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పరిశుభ్రత పై దృష్టి సారించకుంటే దోమలు వ్యాప్తి చెంది రోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు పారిశుధ్యం పై దృష్టి సారించి దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## సాయినాధుని ఆశీస్సులు పొందిన కందికుంట

కదిరి జూలై 20 సూర్య వాస్తవం గురు పౌర్ణమి సందర్భంగా శనివారం కదిరి పట్టణంలో సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సాయిబాబా ఊరేగింపులో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సాయినాధుని ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు కదిరి నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రేపు జరగబోవు గురు పౌర్ణమి వేడుకలలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సాయిబాబా సేవా సమితి వారిని కోరారు.స్వామివారి ఆశీస్సుల కోసం వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకూడదని తెలిపారు.భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సేవాసమితి వారిని అధికారులను ఆదేశించారు.



## వారెవ్వా..... కలెక్టర్

బైక్ పై వెనకాల కూర్చున్నది ఎవరో కాదు.... పది రోజుల క్రితమే ఏలూరు జిల్లా విధులకు వచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ వెట్రీ సెల్వి.అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వరద నీరు ఉగ్రరూపం దాల్చింది.జిల్లా కార్యాలయంలో కూర్చుని మానిటరింగ్ చేయకుండా.. వర్షం కారణంగా ప్రజలు పడుతున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే సంకల్పంతో శుక్రవారం వేలేరుపాడు వచ్చారు. కారు వెళ్ళలేని ప్రాంతానికి మోటార్ సైకిల్ పై వెళ్లి వరద పరిస్థితిని సమీక్షించి తీసుకోవలసిన చర్యలు గురించి హుటాహుటిన ఆదేశాలు జారీ చేశారు.గురువారం వేలేరుపాడు ప్రాంతంలోనే వరదలో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకురావటానికి హెలికాప్టర్ ను సైతం సిద్ధం చేసి జిల్లా, రాష్ట్ర ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం పొందిన కలెక్టర్ వెట్రి సెల్వి ధైర్యానికి వందనం.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

### ఒకరి అరెస్టు... 960 మద్యం బాటిళ్లు, రూ. 25 వేల నగదు, కారు స్వాధీనం

### గోవా నుండీ పెద్ద పప్పూరు గ్రామాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడి

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం): ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మద్యాన్ని శింగనమల పోలీసులు పట్టుకున్నారు.జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు శింగనమల పోలీసులు అక్రమ మద్యంపై దాడులు నిర్వహించారు. ఒకర్ని



అరెస్టు చేసి 960 మద్యం బాటిళ్లు, రూ. 25 వేల నగదు, కారు స్వాధీనం చేసుకున్నారు. ...వివరాల మేరకు..... శింగనమల సి.ఐ శ్రీధర్, ఎస్సై చంద్రశేఖర్ లకు పక్కా సమాచారం అందడంతో తమ సిబ్బందితో కలిసి ఉల్లికల్లు గ్రామం వద్ద దాడులు నిర్వహించి పెద్దపప్పూరు మండలం ఆమళ్లదిన్నె గ్రామానికి చెందిన నల్లాని శివప్రసాద్ తన కారులో అక్రమంగా వివిధ రకాల బ్రాండ్లకు సంబంధించి 180 %ఎం్రీ% కల్గిన 960 బాటిళ్లను తరలిస్తున్నాడు. గోవా నుండీ అక్రమంగా తరలించి జిల్లాలోని పెద్దపప్పూరు, పరిసర గ్రామాలలో అధిక ధరలకు విక్రయించేందుకు తరలిస్తూ చిక్కాడు. ఈనేపథ్యంలో అతనిని అరెస్టు చేసి కారుతో సహా 960 మద్యం బాటిళ్లు, రూ. 25 వేల నగదు సీజ్ చేశారు.

## ప్రతి మనిషి మొక్కను నాటడం అలవర్చుకోండి

పామిడి సూర్య వాస్తవం పట్టణంలో.ఉన్నటువంటి ఎంపీడీఎం కార్యాలయం సమీపము నందు ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



చేపట్టారు.అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరావు.ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి.మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి సంపద సృష్టించాలంటే ప్రతి.మనిషి ఒక చెట్టు నాటితే మనతో పాటు మన చుట్టూ ప్రక్కన ఉన్నవారు కూడా ఆరోగ్యంగా ఉంటారు రాబోయే రోజుల్లో తల్లి లేకపోయినా జీవించగలము గాని.చెట్టు లేకపోతేబతకలేని పరిస్థితి వస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి. ఈ ఓ ఆర్ డి శశికళ.ఎంపీటీసీలు మజ్జిగ రాజశేఖర్ మహేష్. రామలక్ష్మి.. దివాకర్. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న సీపీఐ శ్రేణులపై కేసులను ఎత్తివేయండి

**-% మంత్రి లోకేష్‌కు సీపీఐ నేతలు రామకృష్ణ, ముప్పాళ్ళ వినతి**

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం): రాష్ట్రంలో వివిధ ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాల సందర్భంగా గత కాలంలో సీపీఐ, అనుబంధ ప్రజాసంఘాల శ్రేణులపై నమోద్కెన కేసులను తొలగించాలని రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావులు కోరారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సీపీఐ, అనుబంధ సంఘాల శ్రేణులపై నమోద్కెన కేసుల వివరాలతో కూడిన జాబితాను మంత్రికి అందజేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా వీటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీపీఐ నేతలకు హామీ ఇచ్చారు.



## మజ్జిగ చలివేంద్రం, ఉచిత ఆటో సర్వీసులను ప్రారంభించిన అతికారి దినేష్

నందలూరు సూర్య వాస్తవం

నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చే వేలాదిమంది భక్తులకు నందలూరు మండల జనసేన నాయకులు కొట్టే శ్రీహరి తనతోటి జనసేన యన్ ఆర్ ఐ ల మద్ధతుతో నందలూరు మండల జనసైనికుల ఆధ్వర్యంలో భారిగా ఎత్తున మజ్జిగ చలివేంద్రం,ఉచిత ఆటో సర్వీసు సౌకర్యం కోసం పెద్ద ఎత్తున ఆటోలను ఏర్పాటు చేశారు రు. మజ్జిగ చలివేంద్రంను,ఆటో సర్వీసు ను రాజంపేట జనసేన పార్టీ సమన్వయ కర్త అతికారి దినేష్ ప్రారంభించారు.ఆనంతరం శ్రీ సౌమ్యనాథ



స్వామిని దర్శించి అతికారి దినేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లడుతు రాయలసీమలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చే వేలాది మంది భక్తులకు నందలూరు మండల జనసేన యన్ ఆర్ ఐ లు జనసేన ఆధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తిగా తీసుకొని గత 4 సంవత్సరాలుగ మజ్జిగ చలివేంద్రం,ఉచిత రవాణ సౌకర్యం కల్పిస్తున్నారు.అలాగే ఈ సంవత్సరం కూడ భారీ ఎత్తున చలివేంద్రం,ఉచిత ఆటో సర్వీసు ఏర్పాటు చెయ్యడం అయినది.ప్రతి సంవత్సరం దీనిని ముందుండి నడిపిస్తున్న నందలూరు మండల జనసేన నాయకుడు కొట్టే శ్రీహరికి అభినందనలు.తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట కేదార్ నాథ్,జనసేన నాయకులు గుగ్గిళ్ళ నాగర్జున,ఉల్లి ఉంపేద్ర,కొట్టే హరిష్,మంకు వేంకటేశ్,నరసింహా చెర్రి,మస్తాన్ రాయల్,కొట్టే హరి బ్రదర్స్,డాల,వినయ్,అరుణ,మల్లి జనసైనికులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలి

మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు సూర్య వాస్తవం

ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని సామాజిక కమ్యూనిటీ వైద్యశాలను ఎమ్మెల్యే పరిశీలించారు.



ఎమ్మెల్యే స్థానిక వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు ఉత్తమ వైద్యాన్ని అందించాలని సూచించారు. వైద్యశాలలోని విభాగాల వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు చికిత్స అందించాలన్నారు. చిన్నారులకు, గర్భవతులకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం వైద్యశాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, వైద్యాధికారి డాక్టర్ కరీం, వైద్యులు, తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జగన్ ను నమ్మే పరిస్థితి దేశంలో లేదు

మాజీ డిప్యూటీ మేయర్ ఆరిఫుల్లా

కడప సూర్య వాస్తవం

రాష్ట్రంలో 151 స్థానాలతో అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని కోల్పోయి అత్యంత ఘోరంగా ఓడిన జగన్మోహన్ రెడ్డి మాటలను నమ్మే స్థితి భారతదేశంలో లేదని ఢిల్లీ లో ధర్నా చేస్తా అనడం హాస్యాస్పదం అని కడప



నగర మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ఘోరంగా ఓడిపోయినా షాక్ లో మాజీ సీఎం జగన్ మతిస్థిమితం లేక రాష్ట్రపతి పాలన కోరుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వారి పార్టీ నాయకుల మధ్య వాటాలు కుదరక ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని హత్యలు చేసుకుంటుంటే సిగ్గుపడాల్సింది పోయి పరామర్శించడమే కాక శాంతి భద్రతలకు విఘతాం కల్పించి అల్లర్లు సృష్టించాలని భావిస్తే ప్రజల్లో ఇంకా చులకన అవుతారని, ఇటువంటి చౌకబారు విమర్శలు, చర్యలు మానుకొని ప్రజా సమస్యలు తీర్చడానికి ప్రభుత్వానికి నిర్మాణత్మకమైన సలహాలు ఇస్తే ప్రజలు హర్షించి కరుణిస్తారని సూచించారు. ఇప్పేటికే వైసీపీ నాయకులు విలువైన వనరులన్నింటిని దోచుకొని రాష్ట్ర సహజ సంపద కోళ్లగొట్టారానే ప్రజలు ఆగ్రహించి మీకు ఈ పరిస్థితికి తెచ్చారని అన్నారు. ఢిల్లీ లో ధర్నాచేస్తే దేశమంతా పరువు పోవడం ఖాయమన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలుచేయడం లేదు

**పోలీస్ రాజ్యంగామారిన తెలంగాణ**
**ఈటల రాజేందర్ విమర్శలు**

హైదరాబాద్,జూలై20(సూర్యవాస్తవం): కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో కంటే.. రేవంత్ ప్రభుత్వంలోనే పోలీసులు రెచ్చిపోతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మాత్రమే ఓటర్లు కాదు.. ప్రజలే మళ్లీ ఓట్లు వేయాలని రేవంత్ గుర్తుంచుకోవాలని అన్నారు. నిరుద్యోగుల సమస్యలపై శనివారం బీజేవైఎం మహాధర్నా చేపట్టింది. ఈ మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఐదేళ్ల తర్వాత ప్రజల దగ్గరకు రావాలని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రేవంత్‌కు వందేళ్ల కోసం ప్రజలు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. భేషజాలకు పోకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ ఇచ్చిన హామీలనే నిరుద్యోగులు అడుగుతున్నారని గుర్తుచేశారు. అమలు చేసే దమ్ముంటేనే ఎన్నికల్లో హామీలు ఇవ్వాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అంతిమ నిర్ణేతలని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. గ్రూప్ - వన్‌లో 1:100 ప్రకటించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఇంట్లో ఇబ్బంది లేకపోవచ్చు కానీ నిరుద్యోగులది ఇల్లు గడవని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళ్ల కిందకి నీళ్లు వస్తే.. రేవంత్ రెడ్డికి తెలుస్తుందని చెప్పారు. రేవంత్ చేసే మంచి, చెడు ఏంటో నిరుద్యోగులు లెక్క కడుతున్నారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు.

# పశువుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో నంద్యాల రోడ్డు పాత సంత పున: ప్రారంభం**

**40ఏళ్ల చరిత్ర కలిగిన మైదుకూరుకు మకుటం లాంటి పశువుల సంతను తిరిగి మైదుకూరు కి తీసుకొచ్చిన ఎమ్మెల్యే**

**రాయలసీమ ప్రాంతంలో పేరుగాంచిన మైదుకూరు పశువుల సంత**

**నాడు వెలవెల పోయిన సంత పున ప్రారంభంతోనేడు కలకల లాడుతుంది**

**పాత సంత తిరిగి రావడంతో సంతోషం వ్యక్తం చేసిన వ్యాపారులు రైతులు**

**పశువుల సంతను మరింత అభివృద్ధి చేస్తానన్న- ఎమ్మెల్యే పుట్టా**

**శనివారం వచ్చిందంటే పశువుల సంతలో చిన్న వ్యాపారం నుండి పెద్ద వ్యాపారం వరకు అందరికీ లాభాలే**

మైదుకూరు సూర్య వాస్తవం

మైదుకూరు గదితిప్ప సంతను నంద్యాల రోడ్డులోని మార్కెట్ యార్డులోకి మార్చిన సంతను ప్రారంభించిన మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సంతను ప్రారంభించడంతో వ్యాపారులు రైతులు ప్రజలందరూ ఎమ్మెల్యే గారికి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారంతో మరియు రైతులతో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ పశువుల సంతను మరింత అభివృద్ధి పథంలో నడపడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగింది.మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చడంలో భాగంగా సంతను పునః ప్రారంభించారు.

యాపారాల చిన్న, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు.సంత పున: ప్రారంభం పట్ల మైదుకూరు ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఒకప్పుడు సంతకు వెళ్లాలంటే ఆటో చార్జికి 100 రూపాయలు వెచ్చించి వ్యాపారానికి డబ్బు తీసుకెళ్లి



కొద్దిరోజుల క్రితం జరిగిన కౌన్సిల్ తీర్మానంలో సంతను మార్చాలని తీర్మానాన్ని ఆమోదించాలని కౌన్సిలర్ ఏపీ సుమలత సభ్యులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నుకోరారు.

వెంటనే ఆమోదం తెలిపి సంతను మార్చేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎన్ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీలో చేరే రోజు నే ఎటువంటి కండిషన్స్ లేకుండా తిరిగి సంతను మాత్రం మైదుకూరుకు మార్చాలని కోరడం జరిగింది.సంత చుట్టుపక్కల ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలు కంపచెట్లను స్థానిక టిడిపి నాయకులు

బిక్కుబిక్కుమంటూ బతికేవారమనిఆకలి వేసి అన్నం తినాలన్నా అక్కడ గగ్గి తిప్ప దగ్గర తిండి దొరికేది కాదనిప్రస్తుతం మళ్లీ సంతను మైదుకూరు లో ఏర్పాటు చేయడం వల్ల తమ ఇబ్బందులు తీరాయని వ్యాపారస్తులకు అనేక ఇబ్బందులు ఏర్పడ్డాయని ఇప్పుడున్న సంత వల్ల అటు రైతులకు వ్యాపారులకు ప్రజలకు అనేక లాభాలు కూర్చే విధంగా ఉన్నాయని చిన్న వ్యాపారస్తుల నుండి పెద్ద వ్యాపారం వరకు అన్ని సౌకర్యాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్నాయని మైదుకూరు నియోజకవర్గం లో ఉన్న చుట్టుపల్లెలు అందుబాటులో రైతులందరూ తమ

వ్యాపారాన్ని జీవ జంతువులను అమ్ముకోవడానికి చాలా అందుబాటు కరమైనదని వాహన ఖర్చులు లేకుండా శనివారం సొంత ఏకువ జాముననే పల్లె ప్రాంతాల నుండి పశువులను తోడుకొని వచ్చి సంతలో అమ్ముకునే వారిని చిన్నచిన్న వ్యాపారస్తుల రైతులకు అవసరమయ్యే వివిధ పనిముట్ల నుండి బట్టల వ్యాపారం భోజనం మరియు టిఫిన్ హెూటల్స్ ,కోళ్లు మరియు పావురాల వంటి వ్యాపారాలతో దొబ్బుడు బండ్లు అంగళ్లు పండ్ల



వ్యాపారాలతో చిన్న చిన్న వ్యాపారులు అధిక లాభాలను సొంత రోజున పొందుతున్నారని రాయలసీమ ప్రాంతంలో మైదుకూరు సంత పేరుగాంచిన విధంగా ఉందని దూర ప్రాంతాల నుండి కూడా ఇక్కడికి వచ్చి పసుపుల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అందరికీ అందుబాటులో మైదుకూరు పట్టణంలోనే సంత జరగడం వల్ల ప్రజలు అనేక విధాలుగా లాభాలు పొందుతున్నారని తమ ఆనందాలను వ్యాపారస్తులు రైతులు ప్రజలు వ్యక్తపరుస్తూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారికి శుభాభివందనాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో

బిజెపి మైదుకూరు కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు, టిడిపి నాయకులు ధనపాల జగన్, దాసరి బాబు, యాపరాల చిన్న ,బి ఎన్ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ ఏపీ సుమలత, రాకెట్ రఫీ ,ముడియం ప్రసాద్, వీరనారాయణ, పాశం మారుతి, ధనపాల యుగంధర్, ధనపాలరవి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనే ధ్యేయం

డాక్టర్ హెచ్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి

దువ్వూరు,సూర్య వాస్తవం :

కుష్ఠు వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో ఉన్నా 15 సచివాలయం లో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం జూలై 18 వ తేదీ 2024-నుండి ఆగష్టు నెల రెండవ తేదీ 2024 వరకు జరుగుతుందని డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి తెలిపారు.గ్రామంలో కుష్ఠు వ్యాధికి సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సచివాలయం సిబ్బంది కలిసి సర్వేలు నిర్వహించి, ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించారు. శనివారం హాస్పిటల్ నందు జరిగిన సమావేశంలో ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి లు మాట్లాడుతూ ఏయన్ యం లు, యం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి పోయి కుష్ఠు వ్యాధిపై సర్వ చేస్తున్నారని, దువ్వూరు మండలాన్ని కుష్ఠు వ్యాధి రహిత మండలంగా ఉండేందుకు అందరు కలిసి కృషి చేయాలనీ పేర్కొన్నారు.ఎవరికైనా..

1) చర్మము పై స్పర్శ లేని మచ్చలు,
2) మందమైన మరిసే జిడ్డు చర్మం
3) చెవుల పై వీపుపై ఎదపై నొప్పి లేని బొడిపెలు (నూడుల్స్)
4)రాగి వర్ణం లో ఉండే పొడలు, మచ్చలు,పాలిపోయిన, దురద లేని మచ్చలు,మొద్దుబారిన మచ్చలు

ముక్కుదిబ్బడ ముక్కులోని నుండీ రక్తం కారడం కాళ్ళు చేతులు తిమ్మిర్లు లేక జొములు కలిగి ఉ




ండుట

5) చల్లని లేదా వేడి వస్తువులు గుర్తించలేకపోవడం
6) చేతులు నుండి వస్తువులు జారిపోవడం
7) కాళ్ళకు చెప్పులు జారిపోవడం
8) తెలియకుండా చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం
9) చేతి వేళ్ళు, కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం,

ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలి.కుష్ఠు వ్యాధిగ్రాస్తుల్ని సకాలంలో గుర్తించి వారికి సరైన వైద్య సేవలు అందించాలని ప్రారంభ దశలో వ్యాధి నీ కనుగొని చికిత్స చేస్తే అంగవైకల్యం నివారణ చేయవచ్చు అని డాక్టర్ . సురేష్ బాబు, రోషిణి లు తెలిపారు.మండల లో స్టాఫ్ దయేరియా కు సంబందించిన కార్యక్రమంను వివరిస్తూ నీటిని కాచి చల్లార్చి తాగాలని, తాజాగా ఉండే ఆహారం తినాలని ప్రజలకు తెలిపారు. ఎవరైనా అనారోగ్యానికి గురి అయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్సలు తీసుకోవాలన్నారు.గ్రామంలో అంటు వ్యాధులు ప్రభాలకుండా అవగాహన కోసంతెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఆరోగ్యవిస్తరణ అధికారి రాజగోపాల్ , హెల్త్ సూపర్ వైజర్స్ మేరీసువర్ణ,ఆశ నోడల్ ఆఫీసర్ శాంత కుమారి, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది యంఎల్ హెచ్ పిలు, ఏయన్ యంలు, ఆశా కార్యకర్తలు, తదితరులుపాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరిగా ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ మోడల్ స్కూల్లో కంప్యూటర్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుధీర్ కుమార్ లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ నుండి కాశీనాయన నరసాపురం మోడల్ స్కూల్ కు బదిలీపై వెళ్లారు




శనివారం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ తొ ఉపాధ్యాయ సిబ్బంది సుధీర్ కుమార్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సుధీర్ కుమార్ 8 సంవత్సరములు లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్లో కంప్యూటర్ విద్యను విద్యార్థులకు అందించారని అంతేకాకుండా ఇక్కడ అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉండడంతో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నిత్య పూజయ్య సుధాకర్ శ్రీనివాసులు శ్రీకళ జమ్రుత్ బేగం విజయ, విజయ కుమారి, సుజాతమ్మ భారతి అరుణకుమారి, ఉమామహేశ్వరి పిడి సోమశేఖర్ నాయక్ సురేష్ బాబు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు

## భూమిని కౌలుకు సాగు చేసుకునే రైతులకు సిసిఆర్సి కార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం

భూమిలేని వారు భూమి ఉన్న రైతుల నుంచి



భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకునేవారు సిసిఆర్సి కార్డులు తప్పనిసరిగా పొంది ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు.శనివారం కోనంపేట రైతు భరోసా కేంద్రంలో మండలం వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నుంచి భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకునే కౌలు రైతులు సిసిఆర్సి కార్డులు పొంది ఉంటే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతాయని అన్నారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి ఈ కేవైసీ పూర్తి చేయించాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన కాయలు ఎరువులు,రైతులకు కచ్చితంగా అందించాలన్నారు.ఆర్.బి.కె సిబ్బంది పనితీరు మార్చుకోవాలని హెచ్చరించారు. రైతులకు అందుబాటులో ఉండి పంటలకు సంబంధించి తగు సూచనలు,సలహాలు ఇవ్వాలన్నారు.విత్తన శుద్ధి విధానం,పంటల మార్పిడి, ప్రకృతి ఎరువులు వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఖరీఫ్ సీజనల్ వేరుశనగ పంట సాగు విధానం, ఇతర పంటలు సాగు చేసుకునే విధానం పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి ఎరువులు, పురుగుల మందులు ఏ ఏ పంటలకు ఉపయోగించాలి అన్న విషయాలు రైతులకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబురావు, అనూష, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు సాయి, సుధా, లావణ్య, హరిత, పవన్, నాగరాజు, రమేష్, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దాడులు ఆపాలి

హత్యలపై పార్లమెంటులో లేవనెత్తుతాం

రాజ్యసభ వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి

అమరావతి,జూలై20(సూర్యవాస్తవం): నెల రోజుల టీడీపీ పాలనలో జరిగిన హత్యలు, దాడులపై పార్లమెంట్‌లో గళమెత్తుతామని రాజ్యసభ వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. ఏపీలో వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినుకొండలో వైసీపీ నేత రషీద్ హత్యను ఎంపీ ప్రస్తావించారు. బాధితుణ్ని కత్తితో చేతులు నరికి, తీవ్రంగా గాయపరిచి చంపడం దారుణం అని ఎంపీ అన్నారు. వైసీపీ కార్యకర్తలు, నేతలపై దాడులు చేయకుండా సీఎం చంద్రబాబే వారి పార్టీ కేడర్‌ను ఆపాలన్నారు. ఈనెల 22నుంచి జరిగే ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలో పరిస్థితులపై వైసీపీ ఎమ్మెల్యేలు నిరసన తెలపనున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఏపీలో జరిగే దాడులను దేశ ప్రజలకు సైతం తెలియజేస్తామని అయోధ్య రామిరెడ్డి అన్నారు. అందు కోసం ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేస్తామని ఎంపీ వెల్లడించారు. ఏపీ పరిస్థితులు వివరించేందుకు ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అపాయింట్మెంట్ కోరినట్లు తెలిపారు. ఈనెల 24న మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేసే ధర్నాకు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తామని అయోధ్య రామిరెడ్డి చెప్పుకొచ్చారు. అయితే ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈనెల 24న ఢిల్లీలో ధర్నా చేస్తామంటూ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి పరామర్శించారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులపై ఢిల్లీలో ధర్నా చేసి అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి రాష్ట్ర పరిస్థితులపై వివరిస్తామని చెప్పారు. రాష్ట్రపతి పాలనకు సైతం డిమాండ్ చేయనున్నట్లు ఎంపీ అయోధ్య రామిరెడ్డి వెల్లడించారు.

## నిరుద్యోగ భృతిపై మోసం.. జాబ్‌క్యాలెండర్ ఊసేలేదు

యువమోర్చా ధర్నాలో కిషన్‌రెడ్డి

హైదరాబాద్,జూలై 20(సూర్యవాస్తవం): నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్



రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## జిజిహెచ్ అభివృద్ధిపై మంత్రి ఆరా

అధికారులతో పెమ్మసాని సమీక్ష

గుంటూరు,జూలై20(సూర్యవాస్తవం):

గుంటూరు ప్రభుత్వ వైద్యశాల (జీజీహెచ్), రైల్వే పనులపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుంటూరు కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. జీజీహెచ్‌లో గతంలో ఉపయోగంలో లేని సిటి స్కాన్, ఏసీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. గత సమీక్షలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం, పనుల పురోగతిపై చర్చించామన్నారు. వినుకొండ హత్యపై మాజీ సీఎం జగన్ విమర్శలు చేయాడం హాస్యాస్పదమన్న ఆయన.. జగన్ రోడ్లపై తిరుగుతున్న ప్రతిక్షణం రాష్ట్రానికి నష్టమేనని విమర్శించారు. మాచర్లలో చంద్రయ్యది నిజమైన రాజకీయ హత్య అని, అప్పుడు జగన్ వెళ్లి పరామర్శించారా?అని ప్రశ్నించారు. వినుకొండలో ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణ చోటు చేసుకొని హత్య జరిగిందని, అది రాజకీయ హత్య ఎలా అవుతుందని ప్రశ్నించారు.



# ఎంపీ మిథున్ రెడ్డి పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## బంగారుపాలెం మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారే సోమశేఖర్



సూర్య వాస్తవం న్యూస్ జూలై 20.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారే సోమశేఖర్ శనివారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం పుంగనూరులో జరిగిన మిథున్ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. మాజీ ఎంపీ రెడ్డెప్పను పరామర్శించడానికి ఆయన నివాసానికి వెళ్లిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన వాహనాన్ని ధ్వంసం చేసి, విధ్వంస చర్యలు చేపట్టిన కారణంగా బంగారుపాళ్యం మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారే సోమశేఖర్ ఈ విషయాన్ని ఖండించారు. గత ప్రభుత్వాలలో కూడా ఇలాంటి దుస్సంఘటనలు ఎక్కడా జరగలేదని, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర నెలల కాలంలోనే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం చాలా సిగ్గుచేటుగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సీఎం, డిప్యూటీ సీఎం, హెూమ్ మినిస్టర్ వీరి అండదండలతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు, ఇటువంటి హింసకాండలు దౌర్జన్యాలు చేయడం ఎప్పటికీ మంచి పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఇలాగే కొనసాగితే ప్రస్తుత ప్రభుత్వం తొందరలో కూలిపోవడం ఖాయమని బంగారు పాల్యం మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారే సోమశేఖర్ తెలియజేశారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

నల్లచెరువు జులై 20 సూర్య వాస్తవం

సీజనల్ వ్యాధుల పట్ల ప్రమోత్తంగా ఉండాలని మండల వైద్యాధికారులు సూచించారు.శనివారం మండల వైద్యాధికారి కల్పన అధ్యక్షతన డాక్టర్ అలేఖ్య ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు ఆరోగ్య చర్యలులో భాగంగా బాలేపల్లి తండా, రాజమౌలపల్లి తాండ గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరంతో పాటు ఇంటింటికి ఫీవర్ సర్వే ,లార్వా



కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో దాదాపు 61 మందికి చికిత్సలు నిర్వహించారు.23 మందికి రక్తపూతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.48 ఇళ్లలోపల సేఫ్రొత్రిమ్ స్ప్రేయింగ్ చేయించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వాతావరణం లో మార్పులు సంభవిస్తున్న నేపథ్యంలో ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు నిల్వనీటిపై దోమలవాలకుండా నిత్యం బ్లీచింగ్ పౌడర్ వంటివి వేసుకుంటూ జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమం డాక్టర్ అలేఖ్య,సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి,సూపర్వైజర్స్ సుధాకర్,రెడ్డమ్మ మలేరియా సిబ్బంది సబ్ యూనిట్ ఆఫీసర్ రామాంజనేయులు, సూపర్వైజర్ మహబూబ్ బాషా,ల్యాబ్ టెక్నీషియన్ శంకర్, ఎంఎల్హెచ్పిలు తస్లీం భాను,హరిత, శాంతి,శ్రావణి,మౌనిక,మాధురి గాయత్రి, ఏఎన్ఎంలు ఈశ్వరమ్మ, షరీఫా, భాగ్యమ్మ,రోజా,వనజ, రుక్మిణి,యోగి,ఆరోగ్య కార్యకర్తలు నారాయణ, సూర్యనారాయణ రెడ్డి, మున్నా, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రషీద్ హత్య కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే నిజాలు చెప్పేశారు

**గంజాయి మత్తులో చేసిన హత్యేనని గోపిరెడ్డి చెప్పారు**

**టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా**

**జగన్ చిల్లర రాజకీయం చేశారని మండిపాటు**

అమరావతి(సూర్య వాస్తవం):

వినుకొండలో రహీద్ హత్య ఘటన రాజకీయ రంగు పులుముకున్న సంగతి తెలిసిందే. ఇది టీడీపీ చేసిన హత్య అని వైసీపీ అధినేత ఆరోపించిన సంగతి తెలిసిందే. నిన్న రషీద్ కుటుంబాన్ని జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ... రషీద్ హత్య కేసులో నర్సరావుపేట వైసీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అసలు నిజాలు చెప్పేశారని అన్నారు. ఇది టీడీపీ చేయించిన మర్డర్ అంటూ జగన్ ఆరోపించిన కొద్ది సేపటికే.... ఈ హత్యకు రాజకీయాలకు సంబంధం లేదని... కేవలం గంజాయి మత్తులో చేశాడని... అసలు రషీద్ ను చంపడానికి జిలానీ రాలేదని గోపిరెడ్డి చెప్పారని తెలిపారు. తాను పెంచి పోషించిన గంజాయి మత్తులో చేసిన హత్యను టీడీపీకి అంటకడుతూ జగన్ చిల్లర రాజకీయం చేశారని మండిపడ్డారు.

# భారీ వర్షాలతో కృష్ణమ్మ పరుగులు

## శ్రీశైలం దిశగా భారీగా వరదనీరు

నంద్యాల,జూలై20(సూర్యవాస్తవం):

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు జలాశయాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలుగు రాష్ట్రాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. గతవారం రోజులుగా కురుస్తోన్న వర్షాలకు కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణ్‌పూర్ జలాశయాలు నిండిపోయాయి. దీంతో నీటిని విడుదల చేస్తున్నారు. ఆల్మట్టి జలాశయానికి వచ్చిన నీటి వచ్చినట్టే దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయానికి లక్షకు పైగా క్యూసెక్కుల వరద వస్తుండగా.. జూరాల వైపు 80 వేల క్యూసెక్కులకు పైగా ప్రవాహాన్ని విడుదల చేస్తున్నారు. జూరాలకు ఎగువ నుంచి వస్తున్న వరదను దృష్టిలో పెట్టుకుని ఆ నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి శ్రీశైలం దిశగా వరద సాగుతోంది. జూరాల సామర్థ్యం 9.6 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 7 టీఎంసీలగా పైగా నీరు ఉంది. ఎగువ నుంచి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో జూరాల నుంచి కిందికి నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల జలాశయం నుంచి వరద నీరు శ్రీశైలానికి వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరిగింది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి జూరాల ప్రాజెక్టు నుంచి 82,398 క్యూసెక్కులు వరద నీరు వచ్చి చేరుతుండగా.. ఔట్‌ఎ÷-లో నిల్‌గా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని అధికారులు నిలిపివేశారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం నీటిమట్టం 813 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 36.08 టీఎంసీలుగా ఉంది. రాబోయే రెండు రోజుల్లో శ్రీశైలం జలాశయంలో భారీ స్థాయిలో నీటి నిల్వ పెరిగే అవకాశం ఉంది.

# కుప్పం మున్సిపాలిటీ ప్రక్షాళన షురూ

## "స్టాప్ డయేరియా" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కుప్పం మున్సిపాలిటీ

## ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇచ్చిన కమిషనర్

కుప్పం జూలై 20 సూర్య వాస్తవం

కుప్పం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వి. శ్రీనివాసరావు మున్సిపాలిటీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. నిన్న బాధ్యతలు చేపట్టిన అనంతరం శుక్రవారం తన మార్కు పనితనాన్ని చూపెడుతున్నారు. కుప్పం మున్సిపాలిటీ వైద్య సిబ్బందితో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన సమావేశమైయ్యారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచనలు చేశారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, లాంటి జ్వరాలు ప్రభలుతున్న నేపథ్యంలో కుప్పం పట్టణంలో స్టాప్ డయేరియా కార్యక్రమంలో పారిశుధ్యానికి ప్రాధాన్యతనివ్వాలని మున్సిపల్ వైద్య సిబ్బందిని కోరారు.





అంతేకాకుండా ప్రజలకు ఈ వర్షాకాలంలో రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున వేడి చేసి వడపోసిన నీటిని తాగాలని, అపరిశుభ్ర నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. తమ నివాసాల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడే విధిగా పాటించాలని తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇళ్ల నుండి చెత్తను అప్పటికప్పుడు సేకరించేందుకు కృషి చేయాలని మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆరోగ్య, పారిశుధ్య సిబ్బందికి ఎటువంటి ఆటంకం కలిగినా తనను సంప్రదించాలని అన్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గమైనందున విధి నిర్వహణలో జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తో సమన్వయం చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది మురుగు కాలువల ప్రక్షాళన దిశగా కదలాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా దోమల నిర్మూలనకు మందులను పిచికారి చేయాలని శానిటరీ సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహాల వద్ద దోమల నుంచి రక్షణ కోసం మెష్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దోమ కాటువలన వచ్చే వ్యాధులు నివారణ పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు.మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ప్రజల నుంచి ఎటువంటి వినతులు వచ్చినా వాటిని వెంటనే పరిష్కరించే ప్రయత్నం చేయాలని లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కుప్పం పట్టణంలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్న అంశంపై మాట్లాడుతూ వాటి నియంత్రణకు చర్యలు తీసుకుంటామని ప్రజలకు వాటి నుంచి రక్షణ కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పైపాళ్యం వైద్యాధికారి డాక్టర్ హిమంత్ సాయి, మున్సిపాలిటీ రెవెన్యూ అధికారి, మేనేజర్ ఇమ్రాన్ ఖాన్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పైపులను తొలగించాలని ఎంపీడీవో కు వినతి

ఖాజీపేట సూర్య వాస్తవం

కడప జిల్లా ఖాజీపేట మండలంలో అప్పనపల్లి పంచాయతీ పరిధిలోని మల్లాయపల్లి హరిజనవాడలో వాటర్ ట్యాంక్ దగ్గర మురికి కాల్వ ఉందని



ఆ మురికి కాలువలోకి మల్లాయపల్లి హరిజనవాడకు చెందిన కొందరు గ్రామస్తులు వారి బాత్రూంల నుండి పైపులు మంచినీళ్ళ ట్యాంక్ దగ్గర ఉన్నటువంటి మురికి కాలువలోకి పైపులను వారు వేసుకోవడంతో బాత్రూంల నుండి వస్తున్న డస్ట్ వాటర్ వచ్చి మంచినీళ్ళ ట్యాంకు దగ్గర పేరక పోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామంలోని పలువురు ప్రజలు వాపోతున్నారు గ్రామ ప్రజల వివరాల మేరకు మంచినీళ్ల ట్యాంకు దగ్గరకు గ్రామ ప్రజలు మంచినీళ్లకు అనునిత్యం ఆ ట్యాంకు దగ్గరకు వెళ్లి మంచినీళ్లు తెచ్చుకుంటారని అంతేకాకుండా ఆ మురికి కాలువకు దగ్గరలోనే ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి స్కూల్ పిల్లలు నిత్యం



ఆ ట్యాంకు దగ్గర నీళ్లు తాగుతూ ఉంటారన్నారు అసలే సీజనల్ వ్యాధులతో మండలంలోని అనేక పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురై సతమతమవుతున్నారని మాపిల్లలు ఏ క్షణాన ఏ రోగాల బారిన పడతారో అని గ్రామంలోని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం సమస్యపై శనివారం రోజున ఖాజీపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఖాజీపేట మండలం అభివృద్ధి అధికారికి సమస్యను వినతి పత్రం ద్వారా విన్నవించుకున్నామన్నారు గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కొరత మెండుగా ఉందని గ్రామంలో మూడు సంవత్సరాల క్రిందట విద్యుత్ స్తంభాలు ఎత్తారు ఆ విద్యుత్ స్తంభాలకు లైన్ లాగడం మరిచారని సంబంధిత అధికారులకు నాయకులకు పలు పర్యాయాలు చెప్పినా ఫలితం శూన్యమని వారు ఆవేదన వ్యక్తం చేశారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు మల్లాయపల్లి హరిజనవాడ ప్రజల మొర ఆలకించి వారి పై కరుణ చూపి ఆ పైపులను తొలగించి విద్యుత్ స్తంభాలకు లైన్ లాగించి గ్రామంలో మౌలిక సదుపాయాల కొరతను లేకుండా చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# మామిడి రైతులకు ఉద్యాన శాఖచే శిక్షణ తరగతులు

పూతలపట్టు సూర్య వాస్తవం న్యూస్ జూలై 20.

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డిపల్లి గ్రామం నందు మామిడి కోతలు అనంతరం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై రైతులకు చిత్తూరు ఉద్యాన శాఖ వారు రైతులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి (డి హెచ్ ఓ)మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిహెచ్ఓ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాయలు కోసిన వెంటనే కొమ్మలు కత్తిరింపులు చేపట్టాలని తెలిపారు.కొమ్మలు కత్తిరింపుల ఆవశ్యకతను దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఏ విధంగా కొమ్మలు కత్తిరింపులు చేయాలి,ఎరువులు వేయాలి, దున్నకాలు చేపట్టాలి అనే అంశాలు రైతులకు తెలియజేశారు.రైతులు కొమ్మలు కత్తిరింపులు చేసిన వెంటనే ఎరువులు వేసి నీటి తడులను ఇవ్వాలని పచ్చి రొట్ట పైరు ఇప్పుడు వేసుకొని సెప్టెంబర్ అక్టోబర్ పదవ తేదీ లోపు పూత



వచ్చినప్పుడు దున్నుకోవడం వలన సూక్ష్మ పోషకాలు మామిడి చెట్లకు అంది పూత బాగా వచ్చి దిగుబడి అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మామిడి చెట్లకు నీళ్లు కట్టే రైతులు చెట్లు మొదల్లో కాక మూడు అడుగుల దూరంలో నీటిని పెట్టాలన్నారు. అక్టోబర్ 10వ తేదీ పైన దున్నకాలు ఆపేయాలని అక్టోబర్ తర్వాత దున్నడం వలన మామిడి చెట్లు గర్భ దశలో ఉంటాయి కాబట్టి పంట దిగుబడి రాదని తెలిపారు. మామిడి చెట్లకు అధికంగా రసాయని మందులు కొట్టడం వలన రైతులకే నష్టమని పంటలు సరిగా రావని తెలిపారు. తగిన మోతాదులో ఎరువులు వేయడం వల్ల పూత బాగా వచ్చి దిగుబడి వస్తాయని తెలిపారు. రైతులకు మామిడి కొమ్మలు ఎలా కత్తిరించాలనేది ప్రాక్టికల్ గా మామిడి తోపులో చేసి చూపించారు. జూన్ జూలై నెలలో కొమ్మలను తప్పనిసరిగా కత్తిరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానశాఖ అధికారి వింధ్య, రైతు భరోసా కేంద్రాల హార్టికల్చర్ అగ్రికల్చర్ అధికారులు ప్రభావతి.రాధా. అరుణ. అనురాధ. రజిత. కావ్య. జీవరత్న. రాకేష్. హేమ మండల మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖలో ఏవో రాజశేఖర్ అంటే హడల్ ...

-కిందిస్థాయి ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న ఏవో...

-మనో వేదనతో అనారోగ్యం పాలవుతున్న సిబ్బంది..

-సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి

అనంతపురం టౌన్( సూర్య వాస్తవం):

అనంతపురం జిల్లా విద్యుత్ శాఖలో ఏవో రాజశేఖర్ అంటే కిందిస్థాయి



సిబ్బందికి హడల్ ఆ మాటకొస్తే షాక్ అనే చెప్పాలి. ఏపీ ఎస్పీడీసీఎల్ కింది స్థాయి అధికారులు సిబ్బంది ఆయన వేధింపులను తాళలేకపోతున్నారు. తన మాట వినకపోయినా.. తనకు నచ్చినట్టు ఉండకపోయినా.. మెమోలు ఇస్తానని.. ఉన్నవి లేనట్టు లేని ఉన్నట్టు అభాండాలు మోపుతూ బెదిరిస్తున్నారని పలువురు సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఏవో రాజశేఖర్ బెదిరింపులను తళలేక అనేకమంది ఉద్యోగులు సిబ్బంది మనోవేదనకు గురై అనారోగ్య పాలవుతున్నారని వాపోతున్నారు. ఎవరి అండ చూసుకొని ఆయన ఈ విధంగా అహంకారంతో వ్యవహరిస్తున్నారో తెలియడం లేదని, ఆడ మగ తేడా లేకుండా అకౌంట్ స్టాఫ్, ఓఎం అండ్ స్టాఫ్ ని తీవ్ర ఇబ్బందులకు గురి





చేస్తున్నారని.. ఆయన చెప్పిందే రాజ్యం. కనీసం ఆయన పై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు కూడా తెలియడం లేదన్నారు.

తమ సర్వీస్ లో ఇంత దుర్మార్గంగా ఏ అధికారి తమపై కర్ర పెత్తనం చేయలేదని, ఈయన ఎప్పుడెప్పుడు ఇక్కడ నుంచి వెళ్ళిపోతారా అని సిబ్బంది ఎదురు చూస్తున్నారంటే ఏవో రాజశేఖర్ వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అవగతం అవుతుంది. ఇప్పటికైనా సిఎండి ఇలాంటి వారిపై విచారణ చేసి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# తాడిపత్రి స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి రాక

## ఉద్రిక్తతతో పోలీసులు అప్రమత్తం

అనంతపురం,జూలై 20(సూర్యవాస్తవం): మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి చేరుకోవడంతో శనివారం తెల్లవారుజామున నియోజకవర్గంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ఉదయం పెద్దారెడ్డి తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. టీడీపీ నేత సూర్యమునిపై దాడి, పోలింగ్ సందర్భంగా జరిగిన ఘర్షణలో అరెస్ట్ అయిన కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ష్యూరిటీలు సమర్పించేందుకు అనంతపురం



నుంచి తాడిపత్రి పోలీస్‌స్టేషన్‌కు మాజీ ఎమ్మెల్యే వెళ్లాల్సి ఉంది. దీంతో ఈరోజు తెల్లవారుజామున పెద్దారెడ్డి నేరుగా తాడిపత్రి పీఎస్‌కు వెళ్లారు. పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లడంతో పోలీసులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. పోలింగ్ రోజు చెలరేగిన అల్లర్లతో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గత రెండు నెలలు నియోజకవర్గం వదిలి బయటే ఉన్నారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే పంచె ఊడదీసి కొడతామని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేతిరెడ్డి తాడిపత్రి చేరుకుని పోలీస్‌స్టేషన్‌లో షూరిటీలు సమర్పించడంతో కొద్దిపాటి టెన్షన్ నెలకొంది. అయితే షూరిటీలు సమర్పించిన తర్వాత ఆయన సంతకం చేసి వెళ్లిపోయారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. ఆయన పీఎస్‌లో షూరిటీలు సమర్పించిన వెంటనే ఎక్కువసేపు తాడిపత్రిలో ఉంచకుండా అనంతపురంకు తరలించారు. దీంతో ఎలాంటి అలజడి జరగకుండా వచ్చిన దారినే పెద్దారెడ్డి వెళ్లిపోవడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

# సింహాచలంలో గిరి ప్రదక్షిణ

సింహాచలం,జూలై20(సూర్యవాస్తవం):

శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామి కొలువైన విశాఖ జిల్లా సింహాచలం క్షేత్రంలో గిరి ప్రదక్షిణ మహోత్సవం వైభవోపేతంగా ప్రారంభం అయ్యింది. వేలాదిగా భక్తులు తరలి రావడంతో విశ్శాఖలో భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఏటా ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని చతుర్దశినాడు లక్షల మంది భక్తులు సింహాచల పుణ్యక్షేత్రానికి వస్తారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కొండ దిగువన తొలి పావంచా వద్ద నుంచి అప్పన్నస్వామి పుష్పరథం గిరి ప్రదక్షిణకు బయలుదేరింది. ఈ నేపథ్యంలో గిరి ప్రదక్షిణ కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. పౌర్ణమి సందర్భంగా ఆదివారం వేకువజామున సింహాద్రినాథుడికి తుది విడత చందన సమర్పణ చేస్తారు. లక్షలాదిగా భక్తులు తరలిరానున్న నేపథ్యంలో సింహాచలం దేవస్థానం, జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. కొండ దిగువన అడివివరం గ్రామంలో 29 ప్రదేశాల్లో పార్కింగ్ ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. అలాగే కొండపైన మూడు చోట్ల పార్కింగ్ సదుపాయం కల్పించారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు సమాచారం, ఇతర అత్యవసర అవసరాల కోసం కొండ చుట్టూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. అడివివరం ప్రధాన రహదారిలోని కలశం కూడలి, పాత అడివివరం, హనుమంతవాక కూడలి, అప్పుఘర్, మాధవధార, ఎన్ఎస్‌టీఎల్ వద్ద ఇవి ఉంటాయి.

Truth of News
సూర్య వాస్తవం
www.suryavastavam.in





# సినిమా CINEMA






## నాని సరిపోదా శనివారంపై ఉత్కంఠ


స్టార్ హీరో నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' . నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బ్జడెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు ఎస్‌జే సూర్య పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. స్పెషల్ వీడియో విడుదల చేశారు. అప్పట్లో నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతడు ప్రజల్ని బాగా హింసించేవాడు. అందుకే వాడిని వధించడానికి శ్రీ కృష్ణుడు సత్యభామతో కలిసి వెళతాడు. అంటూ హ్యాపి బర్త్ డే సర్ అంటూ విషెస్ తెలిపారు. ఇక ఈ సినిమాలో ఎస్‌జే సూర్య ఓ క్రూరమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. తన అరాచకాల్ని హీరో(నాని) హీరోయిన్‌తో కలిసి ఎలా ఎదిరించాడన్నది సినిమా కాన్సెప్ట్. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని – వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## పారితోషికం కన్నా... పాత్ర ముఖ్యం

బాలీవుడ్ నటి కరీనాకపూర్ అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటీమణుల జాబితాలో భాగం కావడంపై స్పందించారు. డబ్బు కంటే పాత్రకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. 'దాదాపు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల వరకూ సంపాదిస్తున్న తారల్లో నేనూ ఒకదాన్ని. ఈ స్థాయికి రావడానికి ఎంతో శ్రమించా. కేవలం పారితోషికాన్ని దృష్టిలో ఉంచుకుని సినిమాలు అంగీకరించను. పాత్ర నచ్చితే తక్కువ రెమ్యూనరేషన్‌కూ యాక్ట్ చేస్తా. అది పూర్తిగా నా అభిప్రాయం మీద ఆధారపడి ఉంటుంది. సినిమా ఎలాంటిది? అందులో నా పాత్ర ఏమిటి? అది సమాజంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? అనే విషయాలను పరిగణలోకి తీసుకుంటా' అని చెప్పారు.అనంతరం తన భర్త సైఫ్ అలీఖాన్ గురించి మాట్లాడారు. 'పెళ్లి తర్వాత ఎంతో మారా. ఒకరికొకరు తోడుగా ఉండటం అర్థం చేసుకున్నాం. షూటింగ్స్ కారణంగా కలిసి టైమ్ స్పెండ్ చేయడానికి వీలు ఉండదు. ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ కొన్నిసార్లు ఒకరినొకరు చూసుకోవడానికి కూడా సమయం దొరకదు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను బ్యాలెన్స్ చేయడం అంత సులభం కాదు. అందుకే వీలు దొరికినప్పుడు కలిసి సరదాగా గడపాలనుకుంటాం' అని తెలిపారు.'క్రూ'తో ఇటీవల విజయాన్ని అందుకున్నారు కరీనాకపూర్. బంగారం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో జాస్మిన్ కోహ్లీగా కనిపించారు. ప్రస్తుతం ఈమె 'సింగం అగైన్' కోసం వర్క్ చేస్తున్నారు.

## వైవిధ్యంగా 'క' మూవీ నిర్మాణం

కిరణ్ అబ్బవరం నటించిన 'క' సినిమా నుండి కొన్ని రోజుల క్రితం టీజర్ విడుదలైంది. ఆసక్తికరంగా వున్న ఈ టీజర్ చూశాక, సినిమా వైవిధ్యంగా ఉంటుందని తెలుస్తోంది. సుజిత్, సందీప్ లు ఇద్దరూ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. సాయంత్రం మూడు గంటలు అవగానే ఆ గ్రామంలో చీకట్లు ముసురుకోవటం టీజర్ లో చూసాం. అలాగే కిరణ్ అబ్బవరం ఇందులో పోస్ట్ మేన్ గా కనిపిస్తాడు. ఒక వైవిధ్యమైన లుక్స్ తో ఈ సినిమా అతను వుండబోతున్నట్టుగా అర్థం అవుతోంది. అయితే ఈ టీజర్ లోనే ఒక డాగ్ ని కూడా చూస్తాము. ఆ డాగ్ సినిమాలో ఒక భాగం అని చెపుతున్నాడు కిరణ్ అబ్బవరం. మామూలుగా అయితే సినిమాలో కుక్కలు కావాలంటే ట్రైనింగ్ పొందిన డాగ్స్ ని తీసుకువస్తూ వుంటారు. కానీ ఈ సినిమాలో నటించిన డాగ్ మాత్రం ఆలా వచ్చింది కాదు. 'అది ఒక స్ట్రీట్ డాగ్, దాన్ని తెచ్చి సుమారు 8 నెలలు నేనే ట్రైనింగ్ ఇచ్చాను. నా దగ్గర ఉండేట్టు చేసుకున్నాను, ఆ తరువాత కొన్ని నెలలు దానికి సరైన ఆహారం అది ఇచ్చి నా దగ్గర అది పూర్తిగా మచ్చిక అయ్యాక, పూర్తి ట్రైనింగ్ ఇచ్చి అప్పుడు సినిమా చిత్రీకరణ కోసం దానితో పని చేశాం,' అని చెప్పారు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఈ డాగ్ కిరణ్ అబ్బవరం ఇంట్లో వుంది. ఈ సినిమాలో సెకండ్ హైయెస్ట్ పైడ్ యాక్టర్ ఎవరైనా వున్నారు అంటే అది ఈ డాగ్ మాత్రమే అని సరదాగా చిత్ర యూనిట్ సభ్యులు అనుకుంటూ వుంటారు. ఎందుకంటే స్ట్రీట్ డాగ్ అయినా, దానికి మంచి ఆహారం, దాని బాగోగులు చూసేందుకు గాను చాలా ఖర్చు పెట్టినట్టుగా తెలుస్తోంది. ఆ డాగ్ రోజూ మాంసాహారం లేకపోతే ముద్ద ముట్టదు అని తెలిసింది. అందుకని ఈ డాగ్ సెకండ్ హైయెస్ట్ పెయిడ్ యాక్టర్ ఈ సినిమాలో అని అంటూ వుంటారు చిత్ర యూనిట్. సినిమాలో ఈ డాగ్ ఒక ప్రముఖ పాత్ర పోషిస్తుంది అని కూడా తెలిసింది.






## నేషనల్ క్రష్.. అభిమానులు ఇచ్చిన ట్యాగ్

'యానిమల్'తో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత యూత్‌లో ఆమెకు ఫాలోయింగ్ విపరీతంగా పెరిగింది. దీంతో ఆమె నేషనల్ క్రష్‌గా గుర్తింపు సొంతం చేసుకున్నారు. అభిమానులు తనని 'నేషనల్ క్రష్' అని పిలవడంపై తాజాగా త్రిప్తి స్పందించారు. ఆ ట్యాగ్ విషయంలో తాను ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకంటే, యాక్టింగ్‌ను నేను సీరియస్‌గా తీసుకోలేదు. మొదటి సినిమా పూర్తైన తర్వాత కెరీర్‌ను విధికే వదిలేశా. 'ఒక సినిమా పూర్తి చేశా. అదృష్టం ఉంటే రెండో సినిమా రావొచ్చు' అనుకున్నా. అలాంటి సమయంలో 'లైలా మజ్ను' కోసం ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆనాటి నుంచి యాక్టింగ్‌పై దృష్టిపెట్టా. నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారు. నేషనల్ క్రష్ అనేది నా దృష్టిలో ట్యాగ్ మాత్రమే కాదు. అభిమానుల ప్రేమ. వాళ్లు నన్ను అలా పిలుస్తున్నందుకు ఆనందంగా ఉన్నా. ఇది నాపై మరింత బాధ్యత పెంచింది. ప్రేక్షకులను అలరించే చిత్రాల్లో నటించాలని తెలియజేసింది' అని తెలిపారు. త్రిప్తి నటించిన సరికొత్త చిత్రం 'బ్యాడ్‌న్యూస్'. ఆనంద్ తివారీ దర్శకుడు. విక్కీ కౌశల్, అమీ విర్క్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం ఈసినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. మంచి టాక్ సొంతం చేసుకుంది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in




# SPORTS



## శ్రీలంక పర్యటనకు సిద్ధమైన టీమిండియా

శ్రీలంక పర్యటనకు టీమిండియా సిద్ధమైంది. జూలై 27న మొదలయ్యే మూడు టీ20ల సిరీస్‌తో ఈ టూర్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనతో టీమిండియాలో కొత్త శకం ప్రారంభం కానుంది. నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. ఈ



టూర్‌తోనే తన బాధ్యతలను చేపట్టనున్నాడు. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో కొత్త ఆటగాళ్లకు అవకాశం దక్కనుంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన భారత జట్లను బీసీసీఐ ప్రకటించింది. టీ20 సారథ్య బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించింది. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసింది. జట్ల ఎంపికలో గౌతమ్ గంభీర్ మార్క్ నిర్ణయాలు కనిపించాయి. టీ20 ప్రపంచకప్ విజయానంతరం విశ్రాంతి తీసుకున్న ఆటగాళ్లంతా రీఎంట్రీ ఇవ్వడంతో జింబాబ్వే పర్యటనలో ఆడిన కుర్రాళ్లు ఉద్వాసనకు గురయ్యారు. హార్దిక్ పాండ్యా, రిషభ్ పంత్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్‌లు జట్టులోకి రావడంతో అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండే, ఆవేశ్ ఖాన్‌లపై వేటు పడింది. శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ జూలై 27న పెల్లెకెలె ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌కు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేయనుండగా.. రిషభ్ పంత్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. నాలుగో స్థానంలో సూర్య.. ఐదో స్థానంలో శివమ్ దూబె బరిలోకి దిగనున్నాడు. అతనికి రియాన్ పరాగ్, శివమ్ దూబేతో పోటీ నెలకొంది. స్పిన్నర్లను సమర్థవంతంగా ఆడే శివమ్ దూబేకే అధిక ప్రాధాన్యత దక్కనుంది. రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా ఫినిషర్లుగా ఆడనుండగా.. అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ స్పిన్నర్లుగా బరిలోకి దిగనున్నారు. మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.

**శ్రీలంకతో తొలి టీ20.. భారత తుది జట్టు(అంచనా):**
శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), రిషభ్ పంత్, శివమ్ దూబే, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్



## మాటల్లో వర్ణించలేని అత్యంత ప్రత్యేకమైన అనుభూతి

శ్రీలంకతో జరగబోయే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ కు భారత జట్టుకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి నియమించింది. తద్వారా హార్దిక్ పాండ్యాకు ఈ స్థానం అప్పగించబడుతుందనే అనేక ఊహాగానాలకు తెరపడింది. రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత.. పొట్టి ఫార్మాట్ లో సూర్యకుమార్ ను భారత శాశ్వత కెప్టెన్‌గా నియమిస్తారా లేదా అనే దానిపై అధికారిక ధృవీకరణ లేదు. ఏది ఏమైనప్పటికీ, హార్దిక్ పాండ్యా జట్టులో ఉన్నప్పటికీ అతని కంటే ముందుగానే అతను ఈ పదవికి ఎంపికయ్యాడు. ప్రస్తుతం సూర్య కుమార్ యాదవ్ టి20 లలో బ్యాటింగ్ లో ప్రపంచ నంబర్ 1 ర్యాంక్ లో కొనసాగుతున్నాడు. ఇకపోతే తాజాగా సూర్య కెప్టెన్‌గా ఎన్నికైన తర్వాత మొదటిసారి స్పందించాడు. ఇందులో భాగంగా.. మీ నుండి ప్రేమ, మద్దతు కోరుతున్నాని.. శుభాకాంక్షలను తెలియజేసినందుకు చాలా ధన్యవాదాలు అంటూ తెలిపాడు. గత కొన్ని వారాలు ఒక కల కంటే తక్కువ కాదు., ఇక నేను నిజంగా కృతజ్ఞుడను.. దేశం కోసం ఆడటం అనేది నేను మాటల్లో వర్ణించలేని అత్యంత ప్రత్యేకమైన అనుభూతి. ఈ కొత్త పాత్ర తనతో పాటు చాలా బాధ్యత, ఉత్సాహం తెస్తుంది. మీ మద్దతు, ఆశీర్వాదాలను ఇలాగే కొనసాగించాలని నేను ఆశిస్తున్నానట్లు ఆయన తెలిపారు. ఇంకా ఈ కీర్తి అంతా భగవంతుడికి చేరుతుంది, భగవంతుడు గొప్పవాడు అంటూ ఓ పోస్ట్ లో పేర్కొన్నాడు.

## సానియాతో పెళ్లి రూమర్ పై షమీ అసహనం

భారత మాజీ టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కొద్దిరోజుల క్రితం భర్తతో విడాకులు తీసుకుని ప్రస్తుతం తన కుమారుడితో కలిసి దుబాయిలో నివాసం ఉంటుంది. అయితే ఈమధ్య కొందరు ఉత్సాహకులు టీమిండియా ఆటగాడు మహమ్మద్ షమీతో వివాహం జరగబోతుందన్నట్లు పుకార్లు పట్టించారు. ఇకపోతే మహమ్మద్ షమ్మీ గడిచిన కొద్ది కాలం రోజుల నుంచి తన భార్యతో దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. ఈ పుకార్లపై ఇదివరకె సానియా మీర్జా తండ్రి స్పందించగా.. తాజాగా టీమిండియా ఆటగాడు మహమ్మద్ ఏమి స్పష్టత ఇచ్చాడు. గత సంవత్సరం జరిగిన వన్డే ప్రపంచ కప్ తర్వాత చీలిమండ గాయంకు శస్త్ర చికిత్స చేయించుకున్న తర్వాత.. ప్రస్తుతం ఏమి బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్నెస్ కోసం సాధన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే తాజాగా యూట్యూబ్ కు షమీ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ ఇంటర్వ్యూలో ఆయనకు సానియాతో పెళ్లి రూమర్ పై ప్రశ్న ఎదురైంది. దీంతో షమీ ఆ వార్త పై అసహనం వ్యక్తం చేస్తూ.. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని అలాంటి వాటిని ప్రచారం చేసేవారిని కచ్చితంగా శిక్షించాలని మాట్లాడాడు. అంతేకాకుండా సోషల్ మీడియాలో ఇలాంటి నకిలీ వార్తలను ప్రచారం చేసే వారికి తన నుండి హెచ్చరిక అంటూ కాస్త ఘాటుగా స్పందించాడు. మీరు మీమ్స్ చేయడం ద్వారా ఎంతోమంది బాధపడతారని.. వారి పర్సనల్ జీవితాల్లో ఎన్నో ఇబ్బందులు గురవుతాయంటూ ప్రతి ఒక్కరూ ఇలాంటి వాటిపై ఎంతో బాధ్యతగా ఉండాలంటూ తెలిపారు. అలాగే ఏదైనా వార్తను షేర్ చేయాలని భావించినప్పుడు.. అందులో నిజం ఎంత ఉందో తెలుసుకోవాలని.., ఒకవేళ ఏదైనా సమాచారం బయటకు వస్తే.. అది అసలైన ఖాతాల ద్వారా నుండి పోస్ట్ చేసిందా లేదా అని చెక్ చేసుకోవాలని షమీ అన్నాడు.




## అభిషేక్‌కు ఎందుకు పక్కన పెట్టారు?

శ్రీలంకతో జరగనున్న మూడు టీ20ల సిరీస్‌కు ఎంపికైన భారత జట్టుపై చర్చలు తీవ్రంగా సాగుతున్నాయి. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, కోచ్ గౌతమ్ గంభీర్ కొందరి ప్లేయర్లకు అన్యాయం చేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పరుగుల వరద పారిస్తూ ఆకట్టుకుంటున్న అభిషేక్



శర్మ, రుతురాజ్ గైక్వాడ్‌ను తప్పించడంపై మాజీ క్రికెటర్లు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జులై 27 నుంచి మొదలుకానున్న లంక సిరీస్‌కు లెఫ్ట్–రైట్ బ్యాటర్ల కాంబినేషన్‌తో ఓపెనర్లను బరిలోకి దించాలని సెలక్టర్లు–కోచ్ భావించి యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేశారు. అంతేగాక గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ప్రమోట్ చేశారు. అయితే గణాంకాల పరంగా జైస్వాల్–గిల్ కంటే జైస్వాల్–అభిషేక్ జోడీనే హిట్ కాంబినేషన్‌గా పేరుంది.మాధ్యూ హెడెన్–గిల్ క్రిస్ట్ హిట్ జోడీలా ఈ ఇద్దరూ ఎడమచేతి వాటం విధ్వంసకర్ల బ్యాటర్లు. వారిద్దరిని టీమిండియా ఓపెనర్లుగా పంపిస్తే భారీ స్కోర్లు సాధించడం ఖాయం. కానీ గిల్‌ను జట్టులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో అభిషేక్‌కు మొండిచేయి చూపించారని తెలుస్తోంది. గణాంకాల్లోనూ గిల్ కంటే అభిషేక్ మెరుగ్గా ఉన్నాడు. గతేడాది నుంచి గిల్ టీ20 గణాంకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. 2023 నుంచి అహ్మదాబాద్ వేదికపై మినహా మిగిలిన వేదికల్లో గిల్ తేలిపోతున్నాడు. అహ్మదాబాద్‌లో గిల్ 16 మ్యాచ్‌ల్లో 75 సగటుతో 982 పరుగులు చేశాడు. నాలుగు అర్థశతకాలు, నాలుగు శతకాలు బాదాడు.



## పాకిస్తాన్‌పై భారత్ మహిళల గెలుపు

మహిళల ఆసియా కప్ టీ20 టోర్నీలో భాగంగా.. గ్రూప్–%బా% తొలి మ్యాచ్ లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ పై భారత్ సూపర్ విక్టరీ సాధించింది. 14.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 108 పరుగులు చేసింది. దీంతో.. 109 రన్స్ టార్గెట్ తో భారత్ రంగంలోకి దిగిన ఈజీగా విక్టరీ సాధించింది. భారత్ బ్యాటింగ్ లో స్మృతి మంధాన అత్యధికంగా (45) పరుగులు చేసింది. ఆ తర్వాత.. షఫాలీ వర్మ (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆ తర్వాత.. హేమలత (14), హర్మన్ప్రీత్ కౌర్ (5లి), జెమిమా రోడ్రిగ్స్ (3లి) పరుగులు చేశారు. పాకిస్తాన్ బౌలింగ్ లో సయ్యదా అరూబ్ షా రెండు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత.. నష్రా సంధు ఒక వికెట్ తీసింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ సిద్రా అమీన్ అత్యధికంగా (25) పరుగులు చేసింది. తుబా హసన్ (22), ఫతిమా సనా (22), మునీబా అలీ (11), నిదా దార్ (8), అలియా రియాజ్ (6), గుల్ ఫిరోజా (5) పరుగులు చేసింది. భారత్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో పాకిస్తాన్ 108 పరుగులకే ఆలౌటైంది. దీప్తి శర్మ 3 కీలక వికెట్లు పడగొట్టాడు. శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్ తలో రెండు వికెట్లు తీశారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).